ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 24, ఆగస్టు 2022 16 పేజీలు





16లో...

## కన్నుల పండుగగా భద్రాద్రి రామయ్య నిత్య కళ్యాణం

# ప్రయివేట్ విద్యాసంస్థల మాయాజాలం



## ప్రభుత్వ ఆదాయానికి గండి

- జీఎస్టీ, ఐటీ రిటర్న్స్‌కు ఎగనామం
- చెల్లింపులు తక్కువ.. ఫీజుల వసూళ్లు ఎక్కువ
- ఫీజుల డబ్బులు ఇతర వ్యాపారాలకు దారిమళ్లింపు..
- పన్నుల ఎగవేతదారులపై దాడులు చేస్తేనే దారికొస్తారు

**ఖమ్మం, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు నిధుల మాయాజాలాన్ని సృష్టిస్తున్నాయి. బ్లాక్‌మనీని వైట్‌మనీగా చలామణీ చేస్తున్నారు. విద్యార్థుల నుంచి భారీగా వసూళ్లు చేసే ఫీజుల డబ్బును ఇతర వ్యాపారాలకు దారిమళ్లిస్తున్నారు. ఏడాదికి కోట్లాది రూపాయలు పోగేసి ఆ సొమ్ములో పన్నుల రూపేణా ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బును చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు. ఖమ్మం కేంద్రంగా పలు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వైపులా విద్యను వ్యాపారంగా ఎంచుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు. జీఎస్టీ సక్రమంగా చెల్లించటం లేదు. ఐటీ రిటర్న్స్‌కు చెల్లింపులు లేవు. ఒకరిద్దరు మినహా దాదాపు అన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ వచ్చిన రాబడిని ఇతర పెట్టుబడులకు వినియోగిస్తున్నారు.

2 లో..



## ఉద్యమానికి ద్రోహం చేస్తే ప్రజాకోర్టులో

# శిక్ష తప్పదు

**జీవన్‌ను మానవతా దృక్పథంతో వదిలేసాం**

**మావోయిస్టు చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ**

చర్ల ప్రభాతవార్త :

మావోయిస్టు ఉద్యమానికి ద్రోహం చేయాలని చూసే వారికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని మావోయిస్టు చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ అన్నారు. మంగళవారం పత్రికలకు లేఖ విడుదల చేసారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం జగ్గారం గ్రామానికి చెందిన జీవన్ 2019లో మావోయిస్టుల ఉద్యమాల పట్ల ఆకర్షితుడై పార్టీలో పూర్తి కాలం పనిచేసే విధంగా జాయిన్ అయ్యాడని గత కొంత కాలం క్రితం తన వ్యక్తి గత బలహీనతలను పార్టీ గుర్తించడంతో కామ్రేడ్ గంగిని తీసుకొని ఉద్యమం నుండి బయటకు వెళ్లిపోయాడని వెల్లడించారు. 2022 ఫిబ్రవరిలో స్వచ్ఛందంగా పోలీసులకు సరెండర్ అయ్యాడని అప్పటినుండి పోలీసులు జీవన్‌ను పలు విధాలుగా ఇబ్బందులకు గురి చేసారని లేఖలో పేర్కొన్నారు. పోలీసులు జీవన్‌ను తమ ఆధీనంలో ఉంచుకొని దళాల సమాచారం ఇవ్వాలని ఇస్తే డబ్బులు ఇస్తామని అన్నారని తెలిపారు. మావోయిస్టుల సమాచారం చేరవేస్తున్నాడని క్రిష్టారంపాడులో ఉన్న జీవన్‌ను కిడ్నాప్ చేసి తాను చేసిన తప్పులను ఒప్పుకున్నాక ప్రజాకోర్టులో హాజరు పరిచామని ప్రజల సమక్షంలో జీవన్ చేసిన తప్పిదాలు తానే స్వయంగా ఒప్పుకున్నాడని ఇకనుండి ఎటువంటి తప్పులు చేయనని తను, తన భార్య గంగితో

2వ పేజీలో...

## పరిధి దాటితే చర్యలు : జిల్లా మలేరియా అధికారి

16లో...





16లో...

## పామాయిల్ తోటలను పరిశీలించిన కేరళ శాస్త్రవేత్తల బృందం

- పామాయిల్‌లో అంతర్ పంటగా జాజికాయ పంట సాగు చేయాలని సూచన



2లో...

## తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన నామ

ఖమ్మంరూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త

ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు తమ్మినేని కృష్ణయ్య మృతి పట్ల టీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు.

# ప్రైవేటు విద్యాసంస్థల మాయాజాలం

(మొదటి పేజీ తరువాయి..)

గత కొన్నేళ్లుగా ఇదేతంతు కొనసాగుతుంది. ఐటీ అధికారులు బడా కాంట్రాక్టర్లు, ఇతర వ్యాపార కార్యకలాపాలకు పాల్పడే వారిపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తూ సోదాలు నిర్వహిస్తుంటారు. కానీ విచ్చలవిడిగా ఫీజులను పెంచుతూ లక్షలకు లక్షలు విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడుతూ జిల్లాలో గల్లీకొక కళాశాలను, స్కూళ్లను ఏర్పాటు చేసుకొని భారీగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. నియంత్రణ లేని వ్యవస్థలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాల్సి ఉంటుంది. కానీ కొందరు రాజకీయ పలుకుబడి కల్గిన వ్యక్తుల చేతుల్లో పావులుగా మారుతున్న కిందిస్థాయి అధికారులు నోరు మెదిపే పరిస్థితి లేకుండా పోయింది. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఖమ్మం జిల్లాలో ఫీజుల నియంత్రణకు అడ్డు అదుపు లేకుండా పోయింది. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే చదువును కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

### జీఎస్టీ, ఐటీ రిటర్న్లు యంత్రంగం ఏమిచేస్తుంది...

ఖమ్మంలో డిప్యూటీ కమిషనర్ స్థాయి జీఎస్టీ అధికారి అందుబాటులో ఉన్నారు. ఐటీ రిటర్న్లు యంత్రంగం కూడా పనిలో ఉన్నారే తప్పా ఇటువంటి విద్య వ్యాపారవేత్తలపై చూసీ చూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారో పలు అనుమానాలకు తావిచ్చేలా ఉన్నాయి. తమ పని తాము చేసుకోవాల్సి ఉండగా ఈ వ్యవస్థలు ప్రభుత్వ ఆదాయాన్ని సమృద్ధిగా సకాలంలో సమకూర్చాల్సి ఉన్నప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా కూడా నిద్రావస్థ నుంచి మేల్కొనడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కోట్లకు కోట్లు డబ్బు పోగేసుకొని ఆ డబ్బును రియల్ ఎస్టేట్ వ్యాపారానికి లేదా బహుళ అంతస్థుల నిర్మాణాలకు, వడ్డీ వ్యాపారానికి కొందరు విద్యావేత్తలు వాడుతున్నట్లు తెలుసు ్తంది. కానీ విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి, బస్సు డ్రైవర్లకు, విద్యాసంస్థలో పనిచేస్తున్న క్రిందిస్థాయి సిబ్బందికి బ్యాంక్ ఎక్కౌంట్ ద్వారా జీతాలు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని విద్యాసంస్థలు సిబ్బందికి భారీగా జీతాలు చెల్లిస్తున్నట్లు వారి ఖాతాలో కొందరు అతితెలివిగా జీతాలు జమ చేస్తున్నారు. వాటిల్లో కొంత సొమ్ము తిరిగి ఆ సంస్థకు నెలనెల చెల్లింస్తున్నారు. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయుడికి నెలసరి రూ.10వేలు జీతం ఇస్తుండగా, ఎక్కౌంట్‌లో రూ.25వేలు పైచిలుకు జీతం వేస్తున్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారు. మరికొందరు ఐతే ఏకంగా బ్యాంక్ ఎకౌంట్‌తో సంబంధం లేకుండానే సిబ్బంది అందరికీ అత తక్కువ జీతాలను నగదురూపంలో చెల్లింపులు చేస్తున్నారు. విద్యాసంస్థ నిర్వహించాలంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా తప్పుడు లెక్కలు చూపిస్తున్న సంబంధిత వ్యక్తులపై దాడులు నిర్వహించాల్సిన అవసరం అనివార్యమవుతుంది. తప్పుడు లెక్కలు చూపిస్తు చెల్లింపుల్లో కోతలు విధిస్తూ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి ఆడిందే ఆటగా, పాడిందే పాటగా బ్లాక్‌మనీ దందాను కొనసాగిస్తున్న కొందరు విద్యావ్యాపార వ్యక్తుల పట్ల యంత్రాంగం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### కోట్లకు కోట్లు ఎలా వస్తున్నాయి..?

ఖమ్మంలో గల్లీకొక విద్యాసంస్థను అడ్డదారుల్లో ఏర్పాటు చేసుకొని అమాయక విద్యార్థులే డబ్బు ఉత్పత్తి కేంద్రాలుగా మలుచుకొని అందినకాడికి దండుకుంటున్న కేటుగాళ్లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, వేడుకుంటున్నారు. వేలాదిమంది విద్యార్థులను విద్యాసంస్థలో చేర్పించుకొని ఫీజుల రూపంలో, భోజనాలు, వసతి సౌకర్యాలు, ట్యూషన్ ఫీజులు, కంప్యూటర్ ల్యాబ్ ఫీజులు, యూనిఫామ్, టెక్ట్స్ బుక్స్, బెల్ట్, టైలు, షూస్, బస్‌ఛార్జీలు, మినరల్‌వాటర్‌కు ప్రత్యేక ఛార్జీలు, వేడినీళ్లతో స్నానం చేస్తే వాటికి ప్రత్యేక ప్యాకేజీతో వసూళ్లు, ఉదయం తినే టిఫిన్‌లో కూడా ధరను నిర్ణయించి అడ్డగోలుగా డబ్బును వసూళ్లకు పాల్పడుతూ కోట్లకు కోట్లు పోగేసుకుంటున్నారు. కొందరు విద్య వ్యాపారవేత్తలు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని వారికి ఎంతో కొంత చెల్లించుకుంటున్నామని, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులకు, వారి సిబ్బందికి నెలవారీ మామూళ్లు చెల్లిస్తున్నామని ఇక తమవైపు చూసే వారే లేరని తమను ప్రశ్నించే వ్యవస్థలే లేవని ధీమాతో ఉన్నట్లు తెలుస్తుంది. తప్పుడు లెక్కలు, తప్పుడు డాక్యుమెంట్లు, తప్పుడు రిటర్న్లు దాఖలు చేస్తూ వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారు.

తమకు వచ్చే సొమ్ము తక్కువగా వస్తుందని, ఖర్చులు కూడా లేవని సిబ్బంది తక్కువగా ఉన్నారని వేతనాలు అంతంతమాత్రంగానే చెల్లించే స్థాయిలో ఉన్నామని కల్లబొల్లికబుర్లు చెపుతూ తప్పుడు డాక్యుమెంట్లను సమర్పిస్తున్నట్లు అధికారులే వాపోతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### క్షేత్రస్థాయిలో దాడులు చేస్తేనే దారిలోకి వస్తారు...

ప్రస్తుతం విద్యాసంస్థలు చూపించిన లెక్కలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సంస్థలోకి వెళ్లి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జీఎస్టీ కానీ, వారి సొమ్ములో చెల్లించాల్సిన ఐటీ రిటర్న్లు గానీ సక్రమంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తే చాలు వీరి బండారం బయటపడక మానదు. కొన్ని విద్యాసంస్థలు కొంతలో కొంత నిబంధనలను పాటిస్తున్నప్పటికీ మరికొందరు మాత్రం బరితెగించి బాకీలు కూడా ప్రభుత్వానికి చెల్లించటం లేదు. ఇతర వ్యాపారాలకు విద్యార్థుల సొమ్ము వినియోగిస్తున్న అంశాన్ని పసిగట్టి కోట్లాది రూపాయలతో భవనాలు, అపార్ట్‌మెంట్లు, ప్లాట్ల అమ్మకాలు, కొనుగోళ్లు, డబ్బును గిరిగిరి రూపంలో వడ్డీకి నడుపుతున్న వ్యక్తులను గుర్తించి దాడులు నిర్వహిస్తే ఇటు విద్యావ్యవస్థ గాడిలో పడటమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం కూడా సకాలంలో సమకూరుతుంది. రాష్ట్రం ఇప్పటికే అప్పులపాలు కాకుండా ఇటువంటి పన్నుఎగవేతదారుల భరతం పట్టేందుకు యంత్రాంగం ముందుకు కదలాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# నకిలీ బీమా కేటుగాళ్ల ముఠా అరెస్టు

## -వరంగల్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి





**వరంగల్ క్రైమ్, ఆగష్టు 23, ప్రభాతవార్త**

నకిలీధృవపత్రాలతో పాలసీదారుల భీమా సొమ్మును స్వాహా చేస్తున్న ముఠాకు చెందిన ఎనిమిది నిందితులను టాస్క్‌ఫోర్స్ నల్లబెల్లి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేయగా మరో పదకొండు మంది నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి కారు, ట్రాక్టర్, ఒక లక్ష రూపాయల నగదు, ఒక ల్యాప్ టాప్, నకిలీ ధృవపత్రాలు, 11 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్ వివరాలను వెల్లడిస్తూ నిందితులు గ్రామాలవారీగా ఏజెంట్లను నియమించుకొని వారి ద్వారా గ్రామాల్లో క్యాన్సర్, ఇతర దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న వృద్ధులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో ఈ ముఠా సభ్యులు ఒప్పందం చేసుకొని, సదరువ్యాధిగ్రస్తుడి యొక్క ఆధార్ పాన్‌కార్డులను తీసుకొని భీమా సంస్థల నిబందనలకు అనుగుణంగా సదరు వ్యక్తి వయస్సును సవరించిన నకిలీ ఆధార్ పాన్ కార్డులను సృష్టించి వాటి ద్వారా వ్యాధిగ్రస్తుడి పేరుపై పెద్ద మొత్తంలో భీమా పాలసీని తెరిచేవారు. భీమా సంస్థ నుంచి వచ్చే భీమా మొత్తం డబ్బులో ముఠా సభ్యులు పాలసీదారుడి కుటుంబ ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారం వారికి వచ్చిన భీమా సొమ్ములో పది నుంచి 20% సొమ్మును అందజేసేవారు. అలాగే క్షేత్రస్థాయి దర్యాప్తు వచ్చే భీమా సొమ్మును నిందితులు స్వాహా చేసేవారు. ఈ ముఠా గత మూడు సంవత్సరాలుగా ఇలాంటి మోసాలకు పాల్పడ్డారని, ఈ ముఠా చేస్తున్న మోసాలపై పోలీసులకు సమాచారం రావడంతో రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ధర్యాప్తు నిర్వహించి నిందితులను అరెస్టు చేసినట్లుగా అదనపు డీసీపీ తెలియజేశారు. ఈ ముఠాను పట్టుకోవడం ప్రతిభ కనబర్చినటాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు, నల్లబెల్లి ఎస్సై రాజారాం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్‌లు శ్యాం సుందర్, అశోక్ స్వర్ణలత, కానిస్టేబుళ్ళుసృజన్, శ్రవణ్, నాగరాజు, సురేష్ నవీన్, శ్యాం, శ్రీనివాసులను అదనపు డీసీపీ అభినందించారు.

# ఉద్యమానికి ద్రోహం చేస్తే ప్రజాకోర్టులో శిక్ష తప్పదు

(మొదటి పేజీ తరువాయి..)

కలిసి ప్రజా జీవితం గడుపుతామని అనడంతో క్షమించడం జరిగిందని లేఖలో తెలిపారు. దానికి సంబంధించిన వీడియోలను పత్రికలకు విడుదల చేసారు. ప్రజాకోర్టులో మావోయిస్టుల అగ్ర నేతలు అజాద్, అరుణ, మధు, రజితలు పాల్గొన్నట్లు సమాచారం. మావోయిస్టు ఉద్యమాన్ని నీరు గార్చేందుకు పోలీసులు నయానో భయానో ఆదివాసి ప్రజలను మాజీ మావోయిస్టులను లొంగదీసుకున్నారని ఇటువంటి చర్యలకు బయపడి ఎవరూ ఉద్యమానికి హాని తలపెట్టవద్దని అలాకాదని ఎవరైనా ఉద్యమానికి ద్రోహం చేస్తే ప్రజల సమక్షంలో శిక్ష తప్పదని పత్రికలకు విడుదల చేసిన లేఖ ద్వారా హెచ్చరించారు. కాగా జీవన్ గంగితో కలిసి క్రిష్టారంపాడులో జీవిస్తుండగా మావోయిస్టులు నాలుగు రోజుల క్రితం అపహరించి తీసుకువెళ్లినట్లు తెలుస్తుంది. మారు మూల ఆదివాసి గ్రామం కావడంతో బాహ్యప్రపంచానికి ఆలస్యంగా విషయం తెలిసింది. మావోయిస్టుల చేరలో బందీగా ఉన్న జీవన్ నాలుగు రోజుల తర్వాత క్షేమంగా విడుదల కావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కిడ్నాప్ నుండి విముక్తి అయిన జీవన్ ఇంటికి చేరుకున్నాడని సమాచారం.

# తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన నామ

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం కృష్ణయ్య నివాసానికి వెళ్లిన ఎంపీనామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తెరాస ఖమ్మంజిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అక్కడ ఏర్పాటు చేసిన కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, ఎంపీపీ ఉమ, జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, జొన్నలగడ్డ రవి, చిత్తారు సింహాద్రియాదవ్, బండి జగదీష్, వెన్నపూసల సీతారాములు, మద్ది వీరారెడ్డి, మంకెన నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, కొప్పుల ఆంజనేయులు, నారపాటి రమేష్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యున్నతే విద్యాశాఖ లక్ష్యం

## డీఈఓ జి.పాణిని

**వెంకటాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త**

విద్యార్థుల అభ్యున్నతే విద్యాశాఖ లక్ష్యమని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటా పూర్ మండలంలోని జవహర్‌నగర్ మాడల్ స్కూల్ ను ఆయన మంగళవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా నిర్వహిస్తున్నారని వర్కర్లతో మాట్లాడారు. విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడి అకడమిక్ పరంగా మిడ్ డే మీల్స్, గర్ల్స్ హాస్టల్ లో ఉన్నటువంటి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం వడ్డనలో ఎజెన్సీ వారికి, ఇటు విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు చేశారు. విద్యార్థులు తమకు సోషల్ స్టడీస్‌పాఠ్య పుస్తకాలు అందజేయాలని కోరగా, ఆయన స్పం దించి పాఠ్యపుస్తకాల ఇంచార్జ్‌కి ఫోన్ చేసి బుధవారానికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే కస్తూర్బా గాంధీ విద్యాల యం ఎస్ఓ బానోతు లలితకు హాస్టల్ అదనపు బాధ్యతలు అప్పగిం చడం, దానిని ఏ విధంగా నిర్వహి ంచాలో, అకౌంటెంట్, మిడ్ డే మీల్స్ ఇం చార్జీల కు కలిపి సూచ నలు చేశారు. ఈ సంద ర్భంగా డీఈఓ మాట్లాడుతూ పాఠశా లల నిర్వహణ సక్రమంగా జరగాలని, అందు కు ప్రధానోపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. కార్య క్రమంలో మోడల్ స్కూల్ ప్రిని ్సపాల్ గండు కుమార్, కేజిబి ఎస్.ఓ లలిత, అకౌంటెంట్ రమ, మధ్యా హ్న భోజన ఇంచార్జ్ పాలకుర్తి శ్రీధర్, పీడీ కుమార స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అప్పులేకున్న అప్పులు అడుగుతారా..?

## -స్త్రీ నిధి మహిళలకు అన్యాయం-క్లస్టర్ సీసీపై చర్యలు తీసుకోవాలి -సోమ్ము రికవరి చేయాలి

**టేకులపల్లి,ఆగస్టు 23 ప్రభాతవార్త:**

మండలంలోని కోయగూడెం క్లస్టర్ పరిధీలో ఉన్న గ్రుప్ సభ్యులకు అప్పు లేకున్న అప్పు ఉన్నామని చేప్పడం విడ్డూరంగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం టేకులపల్లి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో కోయగూడెం మదర్ థెరిస్సా ,రావూలపాడు, మద్రాతండా తదిత ర గ్రామాలకు చెందిన తోమ్మిది మంది వివోఏలు మాట్లాడారు. ధాన్యం కోనుగోలు కమిషన్ చెక్కు బ్యాంకు మేనేజర్ క్యాషియర్ సీసీ చిరంజీవి కలసి కమిటీ సభ్యులకు ఇవ్వకుండా డ్రా చెసుకున్నారని ఆ సోమ్ము ఒక లక్ష 49వేల 502రూపాయలు



రికవరి చేయాలని డిమాండ్ చేశారు. 2016,17 సంవత్సరాల నుండి 2022వరకు పనిచేసిన చిరంజీవి 9మంది వివోఏల స్త్రీనిధి నిధులు సుమారుగా 60గ్రుపుల సభ్యుల నుండి కట్టించుకున్న రికవరి డబ్బులు బ్యాంకు అధికారుల సహకారంతో కట్టలేదన్నారు. 40వేలు 15మంది సభ్యులకు మంజూరు చేసి కొంత మంది మహిళలకు డబ్బులు ఇవ్వలేదని కొంతమంది 20వేలరూపాయలు ఇచ్చి 40వేలు అప్పుగా చూపిస్తున్నారని ఈ అప్పును మేము చెల్లించమని కరకంఠిగా సంబంధిత అధికారులకు తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి మహిళలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని యేడల తాము అప్పు కట్టమని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి వినతిపత్రం ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రావణి, రజిత, ధనమ్మ, పద్మ, ప్రియంక, ఇందిరా, జి. లక్ష్మి,జ్యోగ, చిలుకమ్మ, బుచ్చమ్మ, సుశీలలతో పాటుసుమారు 50మంది మహిళలు పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్య వేదిక మండల కోఆర్డినేటర్గా రాందాస్నాయక్

**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



లంబాడీల ఐక్య వేదిక కామేపల్లి మండల కో ఆర్డినేటర్గా బర్లగూడెం గ్రామానికి చెందిన దారావత్ రాందాసునాయక్ మంగళవారం నియమితులయ్యారు. లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ గుగులోత్ జాదవ్ రమేష్నాయక్ నియామక పత్రం అందజేశారు.ఐక్య వేదిక అభివృద్ధికి, లంబాడీల అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా రాందాస్నాయక్ స్పష్టంచేశారు.మండల కో ఆర్డినేటర్గా నియమించినందుకు రాందాస్నాయక్ రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ జాదవ్ రమేష్నాయక్కు కృతజ్ఞతలు తెలిపారు.కాగా రాందాస్నాయక్ మండల కో ఆర్డినేటర్గా నియమితులు కావడం పట్ల మండల పరిధిలోని లంబాడీలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు,గ్రామస్తులు,యువజనులు, అధికారులు,ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే

**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించవచ్చునని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అన్నారు.కామేపల్లి మండలం టేకులతండాలో మంగళవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమాలను క్షేత్రస్దాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పలు సలహాలు,సూచనలు చేశారు.స్వయంగా డ్రై డే కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.... ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.దోమలు పుట్టకుండా కుట్టుకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నీటి నిల్వలు తొలగించాలన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు.డ్రై డే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేష్, ఏఎన్ఎం తాటి తులసి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పంప్ ఆపరేటర్ హతిరామ్, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చర్ల ఆరోగ్య ఉప కేంద్రానికి ఫర్నిచర్ వితరణ



**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రానికి ఫర్నిచర్ను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళవారం వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లూసీ మాట్లాడుతూ... వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి వారి మన్ననలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్కుమార్,వెల్నెస్ డాక్టర్, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్,ఎఎన్ఎం చంద్రిక,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వార్డు సభ్యులు మూడ్ మహేందర్,ఆశా కార్యకర్త నాగమణి,పంచాయతీ సిబ్బంది అనంతరాములు,గ్రామస్తులు,రోగులు తదితరులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లి పంచాయతీ రికార్డుల తనిఖీ

**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం జాస్తిపల్లి పంచాయితీలో మండల పంచాయితీ అధికారి గొడుగు వెంకట సత్యనారాయణ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీలో భాగంగా పంచాయితీ రికార్డులు,రిజిష్టర్లు పర్యవేక్షించారు. వైకుంఠధామం, నర్సరీ,పారిశుద్ధ్య పనులను కూడా పరిశీలించారు. పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తంబళ్ళ రమేష్, పంచాయితీ సర్పంచ్ నిక్కిలి కళావతి, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరువైపులా ఉన్న ముళ్ళపొదల తొలగింపు

**కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాలలో సర్పంచ్ అజ్మీరా రాందాస్నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా దట్టంగా పెరిగి ఉన్న ముళ్ళపొదళ్ళను మంగళవారం తొలగించారు.అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేశారు.అనంతరం పంచాయితీ పరిధిలో వీధి లైట్లు ఏర్పాటు,పెద్ద లచ్చతండాలో నిరుపయోగంగా ఉన్న పైప్లను వెలికితీయడం,హెల్త్ సబ్ సెంటర్ వద్ద నీరు పోవడానికి పైప్లు ఏర్పాటు చేశారు.గోపాలపురంలో పగిలిన నీటి పైప్లకు మరమ్మత్తు పనులు,డంపింగ్ యార్డ్ వద్ద క్లినింగ్ పనులు చేపట్టారు.ఆయా పనులను పంచాయితీ సెక్రటరీ పెంద్ర అనిల్కుమార్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, స్దానికులు, ఎఫ్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రెండిళ్లలో చోరీ

### -పదివేల నగదు, 40 తులాల వెండి అపహరణ



**కారేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

సింగరేణి మండలం సీతారాంపురంలో ఇరువురి ఇళ్లలో జరిగిన చోరీలో 40 తులాల వెండితోపాటు 2 తులాల బంగారపు ఉంగరం, పదివేల నగదు చోరీకి గురైనట్లుగా బంధువులు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సీతారాంపురంకు చెందిన సింగరేణి మండల తెదెపా అధ్యక్షులు పోలూరి రామారావు ఆదివారం కుటుంబసభ్యులతో కలసి తిరుపతి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న దొంగలు సోమవారం రాత్రి ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న పదివేల నగదుతోపాటు బంగారపు ఉంగరాన్ని ఎత్తుకెళ్లారు. అదేవిధంగా ఇంటిపక్కనే నివసిస్తున్న పోలూరి నాగేశ్వరరావు ఇంట్లో కూడా ఎవరూ లేకపోవడంతో దొంగలు ఆ ఇంట్లోకి ప్రవేశించి తాళాలు పగులగొట్టి సుమారు 40 తులాలకు పైగా వెండి ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. మంగళవారం ఉదయం బంధువులు పరిశీలించి కారేపల్లి పోలీసులకు దొంగతనం జరిగినట్లు సమాచారం అందించారు. ఈ క్రమంలో సీతారాపురం చేరుకున్న పోలీసులు రెండిళ్లను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి

**అశ్వాపురం,ఆగష్టు23ప్రభాతవార్త.**



రోడ్డుప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మంగళవారం ఉదయం మంచికంటినగర్ వద్ద చోటు చేసుకుంది.ప్రత్యక్ష సాక్షుల కథనంమేరకు మండలంలోని తురుములగూడెం తండాకు చెందిన ధరావత్ నందీవ్(24)సీతమ్మసాగర్ నిర్మిస్తున్న ఎల్ అండ్ టి కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. సందీప్ డ్యూటీకి వెళ్ళే క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రగాయాలు కాగా చికిత్స కొరకు భద్రాచలం ఏరియా హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు.పోలీసులు కేసు నమోదుచేసి ట్రాక్టర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

## ఇల్లెందులో పోలీసులు కార్డెన్ సెర్చ్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు పట్టణంలోని స్టేషన్ బస్తీలో మంగళవారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్లో సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. పట్టణంలోని వివిధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించడంతో నిషేదిత అంబర్ ప్యాకెట్లు, గుట్కా ప్యాకెట్లను కూడా స్వాదీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఇల్లెందు డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో సీఐ బానోత్ రాజు, మరో సీఐ, నలుగురు ఎస్సైలు, ఏభై మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాలు



**పర్వతగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయాపూర్ గ్రామంలో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌మృతికి నిరసనగా ఐక్య విద్యార్థి సంఘాల బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా పర్వతగిరిలో విద్యాసంస్థల బంద్‌లో ఎబిఎస్‌ఎఫ్ స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎబిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువే కుల దురహంకారంతో విద్యార్థిపై దాడి చేసిన అతని మృతికి కారకుడవడం చాలా బాదాకరమని ఈసంఘటన ద్వారా దేశంలో కుల వ్యవస్థ ఇంకా ఎంతటి విషపుకోరాలు చాచి ఉందో అర్ధం అవుతుందని అన్నారు. కుల దురహంకారంతో విద్యార్థిపై దాడిచేసి అతని మృతికి కారకుడవడం చాలా బాధాకరమని ఈ సంఘటన ద్వారా దేశంలో కుల వ్యవస్థ ఇంకా ఎంతటి విషపు కోరలు చాచి ఉందో అర్ధం అవుతుంది అని అన్నారు. కుల దురహంకారపు హత్యలు సహించకూడదని అందరు కుల నిర్మూలన కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల అధ్యక్షులు కాసర్ల రాజు, మండల ఇంచారి భూక్య ప్రవీణ్, మండల నాయకులు రాజ్‌కుమార్, ప్రణీత్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమ్మెకు మద్దతు తెలిపిన స్వేరోస్



**పర్వతగిరి, ఆగస్టు 23,ప్రభాతవార్త**

వీఆర్‌ఏల నిరవదిక సమ్మెకు స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి గారే జయరాజ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో వీఆర్‌ఏలు చేపట్టే ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ తాము కూడా వారితో కలిసి ఉత్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషల్ పర్వతగిరి మండల అధ్యక్షుడు కాసర్ల రాజు, మండల ఇంచార్జి భూక్య ప్రవీణ్,జిల్లా నాయకులు జెరిపోతుల వంశీకృష్ణ, మండల నాయకులు రాజ్‌కుమార్, ప్రణీత్, శ్రీధర్,రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

**స్వేచ్ఛగా చదువండి స్వేచ్ఛగా జీవించండి**



**భీమదేవరపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి పాఠశాలలను ఒక్కరోజ బందులో నిరసన చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఎమ్మార్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకన్న మాదిగ మాట్లాడుతూ రాజస్థాన్‌లో ఓ పాఠశాలలో దళిత విద్యార్థిపై అధ్యాపకుడు మంచినీళ్లు తాగినందుకు చావు దెబ్బలు కొట్టగా, గత మూడు రోజుల క్రితం మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కానీ మరెక్కడైనా ఇలాంటి జరగకూడదన్నారు. కులంపేరుతో దాడులు చేసిన కులం పేరుతో దూషించిన కఠిన చర్యలుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్‌లను ఖండించాలి

*గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:*

బిజెపి నేతల గొంతుకలు నొక్కే ప్రయత్నంలో ముందస్తుగా పార్టినాయకులను అరెస్ట్ చేయడాన్ని బిజెపి మైనార్టి రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ తీవ్రంగా ఖండించారు. డిల్లీ లిక్కర్ కుంభకోణంలో తెరాస పార్టి ఎమ్మెల్సి కవిత ప్రమేయం ఉందని ఆరోపిస్తు బిజెపి నేతలు ఆమె ఇంటి ముందు నిరసనలకు దిగారని, ఈక్రమంలో నిరసనలు పెరిగి ప్రజల్లో అప్రతిష్ట పాలవుతుందనే అక్కసుతో అన్ని గ్రామాలలో పార్టి కార్య కర్తలు, నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం అమానుషమన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యా సంస్థలు విజయవంతంగా బంద్ నిర్వహించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రభుత్వ పాఠశాలలు బంద్ పాటించారు. ఇంద్రకుమార్ మేఘాలు హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్ విజయవంతంగా కొనసాగినట్లు ఎంఆర్‌పిఎస్ మండల ఇచార్జి ఏకు శంకర్ తెలిపారు.

ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాజస్థాన్ జిల్లా జలోర్‌లో గల సునారా గ్రామంలో విద్య శిశు మందిర్ అనే ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఇంద్ర మెగ్వాల్ అనే దళిత విద్యార్థి దాహంతో కుండలో నీళ్ల త్రాగినందుకు జులై 20న అగ్రవర్ణాలకు చెందిన ఉపాధ్యాయులు విచక్షణా రహితంగా కట్టడంతో, చెవిలో, తలకు భలమైన గాయాలు కావడంతో దాదాపు 25 రోజులు చికిత్స పొందుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున తుది శ్వాస విడిచాడన్నారు. ఇంత జరిగినప్పటికి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. దేశానికి స్వాతం త్ర్యం వచి 75 సంవత్సరాలు గడుస్తున్నా దళిత విద్యార్థులకు, పేద ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. రాజస్థాన్‌లో అగ్రవర్ణాల ఉపాధ్యాయుని చేతిలో చనిపోయిన ఇందిరా మేగ్వాల్ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే 50లక్షల రూపాయలను, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిని పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించాలని భవిష్యత్‌లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇంచార్జి గోనెల రమేష్‌ముదిరాజ్, ఎమ్మెస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్, కోగిల ప్రేమ్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్,ప్రశాంత్, అజయ్, రాహుల్, వంశీ, సాయి, తేజ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## బండి సంజయ్‌ని అరెస్టు చేయడం అమానుషం



**రాయపర్తి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

బండి సంజయ్‌ని అరెస్టు చేయడం అమానుషమని బిజెవైఎం పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం రాయపర్తిమ ండల కేంద్రంలో బిజెవైఎం మండల అధ్యక్షులు రాపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నతరుణంలో పోలీసులు అడ్డుకొని అరెస్టు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో అవినీతి, నియంత కుటుంబ పాలన జరుగుతుంది అని కల్వకుంట్ల కవిత ఢిల్లీలో మద్యం వ్యాపారంలో అక్రమంగా దొరికే రాష్ట్రాన్ని అవహేళన పాలు చేస్తున్న తరుణంలో బిజెపి కార్యకర్తలు కవిత ఇంటిని ముట్టడించారు. ఈ కారణంగా వారిని విచక్షణ రహితంగా కొట్టి రామాండ్ చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శాంతియుత నిరసన తెలియజేస్తున్న సందర్భంగా వేల సంఖ్యలో పోలీసులు, టీఆర్‌ఎస్ గుండాలు మొహరించి సంజయ్ మీద దాడికి యత్నించి అరెస్టులు చేయడం దారుణమన్నారు. కార్యకర్తలను విచ్చలవిడి చేస్తూ ఫ్లెక్సీలు, జెండాలు, తగటబెట్టి శునకానంద పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర ఎవరు ఎన్నిక కుట్రలు చేసినా కుతంత్రాలు చేసిన ఆగే ప్రసక్తి లేదని హెచ్చరించారు. యాత్ర ఇంకా ఉవ్వేత్తున చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మూరుగు నవీన్,బిజెవైఎం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పెండ్యాల గణేష్; కార్యదర్శి కొమ్ము ప్రకాష్, సందీప్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల చర్య దుర్మార్గం

**ఎమ్మెల్సీ మాజీ ఎంపీ కవితను పరామర్శించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి**

**పరకాల, ఆగస్టు 23, ప్రభాతవార్త**

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బిజెపి నేతలు దాడి చేయడం దారుణమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎంపి కవితను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బిజెపి నేతలు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని అన్నారు. మాకు వేలాది మంది సైన్యం ఉంది. మీ ఇండ్ల మీదికి, పార్టీ ఆఫీసుల మీదకు వస్తే మీ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.గతంలో తన ఇంటిపై కూడా దాడికి పాల్పడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బిజెపి నేతల వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ ప్రజలంతా కేసిఆర్ వెంటనే ఉన్నారని స్పష్టం చేశారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలకు కేసిఆర్ బెదిరే నాయకుడు కాదని, ఎంతో మందితో పోరాడి తెలంగాణ సాధించిన ఫైటర్ అని గుర్తు చేశారు. బిజెపి నాయకులు చిల్లర వేశాలు ఇప్పటికైనా ఆపుకుంటే రాభోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ది చెప్తారని ధర్మారెడ్డి తేల్చిచెప్పారు.



## బిజెపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**పరకాల, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా పరకాల పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను బిజెని నేతలు దగ్ధం చేశారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ప్రజల్లోకి వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పక్కనపెట్టి టిఆర్ఎస్ పార్టీ అధినేత ఇతర పార్టీల నేతలను భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు.

బండి సంజయ్‌ను టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అవినీతి కుటుంబ పాలనపె వ్యతిరేకతతో రాష్ట్ర నలుమూలల నుంచి బిజెపికి లభిస్తున్నభారీ మద్దతును చూసి టిఆర్ఎస్ ఆందోళన చెందుతున్నార అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా పోరాడి వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను తుడిచిపెట్టేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్,జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, నాయకులు నారాయణదాసు, గాజుల నిరంజన్, నరేష్, బాలాజీ, మురళి, రంజిత్, రాజేందర్, ఆకుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు

**నడికూడ ఎంపిడీఓ రాజేంద్రప్రసాద్**

**నడికూడ,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను వినియోగించుకోవాలని నడికూడ ఎంపిడొఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు.వృద్యాప్య పెన్షన్ కోసం 57 సంవత్సరాలు నిండిన వారు మీసేవా కేంద్రాల్లో అప్లై చేసుకోవాలన్నారు.వృద్యాప్య పెన్షన్ తో పాటు వితంతు,ఒంటరి మహిళా,బీడి పెన్షన్,వికలాంగుల పెన్షన్ కు కూడా అప్లై చేసుకోవాలని తెలిపారు.

# గుట్కా మద్యపానానికి దూరంగా ఉండాలి

**పీఎస్సీ వైద్యాధికారి వెంకటేష్**



*మధిర, ఆగస్టు 23, ప్రభాతవార్త :*
ప్రజలు ప్రస్తుత సీజన్‌లో ప్రబలే అంటువ్యాధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేష్ మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ఎండవల్లి గుట్టలు నందు ఒరిస్సా కూలీలు నివసిస్తున్న ఏరియాలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం నందు అక్కడ నివసిస్తున్న కుటుంబాల వారందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కొత్తగా ముగ్గురికి బీపీ, షుగర్ వ్యాధులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించడం జరిగినది. మిగిలిన వారందరికి విటమిన్ టాబ్లెట్లు బి కాంప్లెక్సనస ఐరన్ టాబ్లెట్లు ఇవ్వటం జరిగింది. ఆ ప్రాంతంలో ప్రజలు త్రాగుతున్న నీటిని పరీక్షల నిమిత్తం మిషన్ భగీరథ వారికి పంపించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న జానీచందును పరామర్శించి వెంటనే ఖమ్మం ప్రభుత్వం హాస్పటల్‌కి పంపనైనది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.... జీవనశైలిని గురించి తెలుసుకొని, మద్యపానం, గుట్కాలకు దూరంగా ఉండాలని ఇతర ఆరోగ్య సలహాలు ఇచ్చారు. అక్కడి అంగన్వాడీ సెంటర్ నందు నమోదైన పిల్లల ఆరోగ్యము వారికి ఇస్తున్న పోషక ఆహారంపై అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో మధిర ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు భాస్కర్‌రావు, సుభాషిని, డీఈవో కిరణ్‌కుమార్, క్వారీ నిర్వాహకులు పాటిబండ్ల సత్యంబాబు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు సుజాత, ఝాన్సీ, ఆశా కార్యకర్త కుసుమ, అంగన్వాడీ టీచర్ మమత తదితరులు పాల్గొన్నారు.




## హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి



*బోనకల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :*
తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్క్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయు అనుబంధం) తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభ సెప్టెంబర్4వ తేదీన ఖమ్మం నగరంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని హమాలీ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి డి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం బోనకల్ మండలంలో ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ మాట్లాడుతూ.... తెలంగాణ వ్యాప్తంగా 7లక్షల మంది హమాలీలు ప్రతిరోజు ఎగుమతి, దిగుమతి పనిచేస్తున్నారని వారికి సరి అయిన భద్రతలేదని చట్టబద్ధమైన హక్కులు లేక నిత్యం పనిప్రదేశాల్లో శ్రమదోపిడి గురౌతున్నారనివారన్నారు. ఈ సభలకు తెలంగాణవ్యాప్తంగా ఎన్నుకోబడిన 300మంది ప్రతినిధులు వివిధ జిల్లాల నుండి పాల్గొంటున్నారనివారుచెప్పారు. ఎండకి ఎండుతూ వానకు తడుసూనత పనిచేస్తుననన బరువులు మోసే హమాలీలకు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. సంఘం రాష్ట్ర వ్యాప్తంగా హమాలీ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని కేంద్ర, రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా జరిగే పోరాటంలో హమాలీలు పాల్గొంటున్నారని వారు చెప్పారు. ఎండకి ఎండుతూ వానకు తడుస్తూ పనిచేస్తున్న బరువులు మోసే హమాలీలకు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. సంఘం రాష్ట్ర వ్యాప్తంగా హమాలీ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని కేంద్ర, రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా జరిగే పోరాటంలో హమాలీలు పాల్గొంటున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వారు ఆరోపించారు. అదే విధంగా హమాలీలకు ప్రావిడెంట్ ఫండ్, పీఎఫ్, ఈఎస్ఐ, సౌకరానయలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పని ప్రదేవాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో యజమానులు విఫలమయ్యారని వారన్నారు. కావున అసంఘటిత రంగంలో ఉన్న హమాలీలు తమ హక్కుల సాదన కోసం తమ పని భద్రత కోసం సెప్టెంబర్ 4వ తేదీన ఖమ్మంలో జరిగే రాష్ట్ర సభలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటుందని వారు వివరించారు. ఈ సభలను ఐఎఫ్టియు రాష్ట్రప్రధానకార్యదర్శి కె సూర్యం ప్రారంభిస్తారని వారు చెప్పారు. ఈ సభల జయప్రతం చేయాలని వారు కార్మికులకు విజ్ఞపినత చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు ఖమ్మం జిల్లా కార్యవరనగ సభ్యులు ఎస్‌కె లాల్మియా, హమాలి సంఘం నాయకులు పి సుధాకర్, కె రాజు, ఎం నాగేశ్వరరావు, కె రారాజు, జయరాజు, చక్రవర్తి,నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి విశిష్ట సేవా అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



*మధిర,ఆగస్టు 23, ప్రభాతవార్త :*
రాష్ట్రపతి విశిష్ట సేవా అవారునడ గ్రహీత లీడింగ్ ఫైర్ ఆఫీసర్ ఎర్రగుంట రమేష్‌ను సిబ్బంది ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీలో గల ఫైర్ స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్‌గా యర్రగుంట వెంకటేశ్వరరావు పని చేస్తున్నారు. గత 35సంవత్సరాలుగా ఫైర్‌మ్యాన్‌గా లీడింగ్ మ్యాన్‌గా విశిష్ట సేవలందించినటువంటి వెంకటేశ్వరరావు సేవలను సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్‌మ్యాన్ బి రాంబాబు, ఫైర్ మ్యాన్‌లు బి నాగేశ్వరరావు, బి అనంతరామిరెడ్డి, బి భాస్కర్, ఎం సతీష్, టి మోహన్, హోంగార్డ్స్ కె రాంప్రసాద్, సిహెచ్ సర్వేశ్వరరావు, డ్రైవర్ ఆపరేటర్లు జి శ్రీను, కె చెన్నారావు, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 43లక్షల నిదులతో నిర్మించిన గోడౌన్



*బోనకల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :*
గోదాములు, ఎరువులు నిలువల కొరత లేకుండా ఉండేందుకు గాను నాబార్డ్ సహకారంతో మండల పరిధిలోని కలకోట గ్రామ పంచాయితీలో రూ. 43లక్షల నిధులతో నిర్మించిన గోడను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు,డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సర్పంచి యంగల దయామణితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోరాకుల నాగభూషణం మాట్లాడుతూ.... రైతులు సరిపడా ఎరువులను దిగుమతి చేసుకొని నిల్వ ఉంచుకునే సామర్థ్యం లేక ఇబ్బందులు పడ్డారని అట్టి ఇబ్బంది తీర్చుకుని రైతులు సకాలంలో గిడ్డంగి ద్వారా ప్రభుత్వం ఇచ్చే ఎరువులు ఉపయోగించుకొని అధిక దిగుబడులు పొందాలని కోరారు. సభాధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ.... ఈ సొసైటీని ఆదారంగా చేసుకుని



నాలుగైదు గ్రామాల రైతులు సేద్యం చేసుకుంటున్నారని, అట్టి రైతుల కల నాబార్డు చేయూతతో తీర్చగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కౌడిపల్లి కిషోర్‌కుమార్, జిల్లా సహకార శాఖాధికారి ఏ విజయ్‌కుమార్, కేంద్ర సహకార శాఖ బ్యాంకు సీఇవో అట్లూరి వీరబాబు, ఎంపీటీసీ మార్తమ్మ, ఉప సర్పంచ్ చావా హరిత, రాయన్నపేట సర్పంచ్,సొసైటీడైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 25న కేయూ 22వ స్నాతకోత్సవం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
కేయూ 22వ సా న్నతకోత్సవం ఈనెల 25న విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతుందని మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్,కేయూ ఛాన్సరల్ డాక్టర్ తమిళసై సౌందర్యరాజన్ వస్తున్నారని తెలిపారు. స్నాతకోత్సవంలో కీలకోపన్యాసం ఆచార్య సందీప్‌శర్మ భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రిసెర్చ్ బోర్డుసెక్రటరీ చేస్తారన్నారు. 2018, 2019సంవత్సరాలలో వివిధ ఫ్యాకల్టీలలో 56మందికి గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డి పట్టా ప్రధానం చేస్తున్నామని, కేయూలోని ఎనిమిది ఫ్యాకల్టీలలో 27విభాగాలలో కలుపుకుని 192మందికి 276గోల్డ్ మెడల్స్ ప్రధానం చేస్తామన్నారు. 22వ సా న్నతకోత్సవంలో భాగంగా ఐదుగురితో ఏర్పాటు చేసిన ప్రిపరేటరీ కమిటీతో పాటు 11వివిధ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. పీహెచ్‌డీ గోల్డ్‌మెడల్ పొందు విద్యార్థులు తమవెంట ఒక కుటుంబ సభ్యుని తెచ్చుకునేందుకు పాస్‌జారీ చేస్తున్నామని, 25వ తేదీ ఉదయం 7గంటల నుంచి 9గంటల మధ్య ఎస్‌డీఎల్‌సీఈ కాంప్లెక్స్‌లోని మహిళ ఇంజనీరింగ్ కాలేజీలో గోల్డ్‌మెడల్స్‌కు కౌంటర్‌లు ఏర్పాటు చేశామని, దీనిలో భాగంగా 15మంది గోల్డ్‌మెడల్ గ్రహీతలకు ఒక బ్యాచ్ చొప్పున ఇద్దరు టీచర్లకు బాధ్యత అప్పగించామన్నారు.

## తండాలో ఘనంగా సీత్ల పండుగ

**శాయంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
శాయంపేట మండలకేంద్రంలోని సూర్యనాయక్ తండాగ్రామంలో బంజారాల ఆరాధ్యదైవం సీత్ల పండుగను అఖిలభారత గిరిజన సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాలోతు లింగునాయక్ మాట్లాడుతూ సీత్ల భవాని అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తీజ్ పండుగను గురువారం నుంచి తొమ్మిది రోజుల పాటు యువతులు గోధుమనారును పెంచి తొమ్మిదవ రోజు తీజ్ బతుకమ్మను నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యరకమంలో బానోతు సక్రు, మొగిలి, ఏఐటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెర్ మాలోతు లింగునాయక్, మాలోతు వసూరాం, మాలోతు రామన్, మాలోతు రాజునాయక్, రమేష్; సదర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో ఉన్న వారికి పరిహారం అందుతుంది

**కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త**
ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గోదావిర వరదలు రావడంతో దామెరకుంట మరియు ఇతర గ్రామాలలో గల వరద బాధితులు మొత్తం 377లబ్దిదారుల జాబితాను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు కాటారం తహాశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ నుండి సంబంధిత రాష్ట్ర అధికారులకు పంపించినట్లు వారు తెలిపారు. కాగా ఇట్టి జాబితాలో సుమారు 177మంది యొక్క బ్యాంక్ ఖాతా మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్ సరిగా లేవని తిరిగి మళ్లీ పంపినట్లు, కానీ ఇట్టి జాబితాలో 114మంది లబ్దిదారుల యొక్క బ్యాంక్ ఖాతా మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లు సరిగానే ఉన్నవి కానీ వీరికి ఎలాంటి రూపాయలు జమ చేయలేదని, సరియగు వివరణ ఇవ్వలేదని మిగిలిన 63మంది లబ్దిదారుల యొక్క బ్యాంక్ ఖాతా నెంబర్‌లు మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లు సరి చేసి మరల పంపినట్లు తహాశీల్దార్ తెలిపారు. కావున జాబితాలో ఉన్న వారందరికీ పరిహారం అందుతుందని తహాశీల్దార్ శ్రీనివాస రావు తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యా సంస్థలు విజయవంతంగా బంద్ నిర్వహించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రభుత్వ పాఠశాలలు బంద్ పాటించారు. ఇంద్రకుమార్ మేఘాలు హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్ విజయవంతంగా కొనసాగినట్లు ఎంఆర్‌పిఎస్ మండల ఇచార్జి ఏకు శంకర్ తెలిపారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### డ్రైడే ఫ్రైడేలో జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్

*చుంచుపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త*



చుంచుపల్లి మండలంలోని రాంపురం, అంబేద్కర్ నగర్, పెనగడప, వెంకటేష్‌ఖని, రుద్రంపూర్ దన్బాద్, 4ఇంక్లైన్, 3ఇంక్లైన్ గ్రామ పంచాయతీల్లో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్ పర్యాటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్తసేకరణ చేయాలన్నారు. అన్ని పంచాయతీల్లో ట్రాక్టర్లు ఉదయం 6గంటల కల్లా బయలుదేరాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఈ రెండురోజుల్లో అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామపంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎంలు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఇంటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీలోని అన్ని రోడ్లకు రెండువైపులా చెట్లు నాటాలన్నారు. చెట్లకు ట్రీపెన్సింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించాలని, తడిచెత్త ద్వారా కంపోస్టు ఎరువులు, పొడిచెత్తను అమ్మడం ద్వారా వచ్చిన నిధులను గ్రామపంచాయతీకి జమచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మోదుగు రాములును పరామర్శించిన పిడమర్తి

*చుంచుపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త*

మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు తండ్రి



రాములు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుని ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డా.పిడమర్తి రవి మంగళవారం రామాంజనేయ కాలనీలో మోదుగు జోగారావు ఇంటికి వెళ్లి రాములును పరామర్శించారు. ఈ సందర్భంగా రాములు ఆరోగ ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తన గృహానికి విచ్చేసిన మాజీ ఛైర్మన్‌కు మోదుగు జోగారావు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు కంకణాల ఉజ్జీవ్‌రావు, బిరాయ భీమ్‌రాజ్, డి.నరేష్, ఎం.మహేష్, రవి, ఇ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లిలో వృద్ధురాలి అదృశ్యం

### పోలీసులకు ఫిర్యాదు

*చుంచుపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త*



చుంచుపల్లి మండల పరిధిలో రామాంజనేయ కాలనీలో నివాసం ఉంటున్న వల్లపు కనకమ్మ వారం రోజులుగా కనిపించటం లేదు. అయితే కనకమ్మ కుటుంబీకులు వారం రోజులుగా మండలంతో పాటు ఇతర ప్రాంతాల్లో అణువు అణువు గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఆమె కుమారులు వల్లపు రమేష్, అల్లుడు జంగం శేఖర్‌లు మంగళవారం చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా కనకమ్మ ఆచూకీ తెలిసిన వారు లేక కనబడిన వెంటనే సెల్ నెంబర్‌కి సమాచారం తెలుపగలరని, అదృశ్యమైన వృద్ధురాలు బంధువులు ఒక ప్రకటనలో కోరారు. సెల్‌నెం.8121716776

## బయోమెట్రిక్ హాజరుకు ఉపాధ్యాయులు సిద్ధం కావాలి : ఎంఇవో



**చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**

త్వరలో చేపట్టబోయే బయోమెట్రిక్ హాజరు శాతానికి ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని ఎంఇవో రత్నమాల అన్నారు. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో త్వరలోనే బయోమెట్రిక్ విధానాన్ని తిరిగి కొనసాగనుంచనుంది. ఈ మేరకు పాఠశాలలో ఉన్న యంత్ర పరికరాలు నిరూపయోగంగా ఉండటంతో తిరిగి వాటిని మరమ్మత్తులు చేపట్టారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో మంగళవారం వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ఈ అంశంపై ఎంఇవో చర్చించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ ప్రభుత్వం బోధన, భోదనేతర సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు శాతం ఉంటున్నందున ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు ఏర్పడిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే నూతనంగా పాఠశాలల్లో చేరిన విద్యార్థులను చైల్డ్ ఇన్‌పోలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అబాస్ మండల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, ఆయా పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఫ్లోరెన్స్, పాపమ్మ, రజిని, మోహన్‌రావు, సరళ, రజితరెడ్డి, భద్రయ్య, సురేందర్, కొమురయ్య, ఇంద్రయ్య, కట్టస్వామి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి అండగా తెలంగాణ ప్రభుత్వం

### ఏఐఎఫ్‌టియు(న్యూ) నుండి టిఆర్ఎస్‌కెవిలో చేరిక

**నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అసంఘటిత కార్మిక రంగానికి బాసటగా ఉంటూ లేబర్ శాఖ ద్వారా అనేక సంక్షేమ పథకాలు కార్మిక కుటుంబాలకు చేరే విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుందని టిఆర్ఎస్‌కెవి రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, టిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. మంగళవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఏఐఎఫ్‌టియు న్యూ నుండి టిఆర్ఎస్‌కెవి అనుబంధ సంఘం హమాలీ యూనియన్‌లో హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మినారాయణ సీనియర్ నాయకులు రాఊష సహాయ కార్యదర్శి గుండెబోయిన కొమురయ్య ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో బడా కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగాచట్టాలను మార్పు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కెవి జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, అమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యక్షుడు బొల్లం ప్రసాద్, కోశాధికారి గాండ్ల రాములు, డివిజన్ ఉపాధ్యక్షులు మంద మల్లయ్య, కడారి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల ఆందోళన.. అరెస్టు చేసిన పోలీసులు



**నర్సంపేట, ఆగస్టు 23,ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని వరంగల్ రోడ్డులో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. వరంగల్ రోడ్డు అమరవీరుల స్థూపం వద్ద రాస్తారోకో నిర్వహించి సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారనే సమాచారం పోలీసులకు తెలువడంతో పట్టణ సిఐ పులి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్‌తో పాటు సబ్‌డివిజన్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. కొద్ది సేపు రాస్తారోకో చేసిన అనంతరం వారిని అరెస్టు చేస్తున్న క్రమంలో కొంత మంది బిజెపి కార్యకర్తలు అమరవీరుల స్థూపం వైపు కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి యత్నించగా అడ్డుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిపిపి నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

**నల్లబెల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

గత 30 రోజులుగా వీఆర్ఏలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికి వారి సమస్యలు ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని వీఆర్ఏ జెఎసి మేకల రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో సమ్మె శిభిరాన్ని ఏర్పాటు చేసుకున్న వీఆర్ఏలు వినూత్న రీతిలో చెవిలో పూవ్వు పెట్టుకొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఈ నెల 25న రిలే నిరాహార దీక్ష చేపట్టి 48 గంటలు పూర్తి చేసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పికెటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వీఆర్ఏల కనీస వేతనం పెంపు, పిఆర్‌సి అమలు ఉద్యోగ భద్రతను ప్రభుత్వం వెంటనే



ప్రకటించకపోయినట్లయితేనే అన్ని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న వేల మంది వీఆర్ఏలతో సీసీ ఎల్ఏను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గండు ప్రవీణ్, కో ఛైర్మన్ సునిత, స్వర్ణలత, జవహార్, సాంబయ్య తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచార చేపట్టాలి



**నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**

అశోక్‌నగర్ కస్తూర్బాగాంధీ గురుకుల విద్యార్థిని మౌనిక మనస్తాపానికి గురైన సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచారణ చేపట్టాలని ఎబిఎస్‌ఎఫ్, ఎఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యు సంఘాలు డిమాండ్ చేశారు. అనంతరం బొట్ల నరేష్,దిడ్డి ప్రార్థసారథి, నరేష్‌లు మనస్థాపానికి గురైనఅశోక్‌నగర్ కస్తూర్బా గాంధీ గురుకులానికి చెందిన మౌనికను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. విద్యార్థిని నానా విధాలుగా దూషించిన వారిపై వెంటనే శాఖరపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కార్తిక్, రమేష్ పాల్గొన్నారు

## వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలి

**దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మె మంగళవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 30 రోజుల నుండి నిరవదిక సమ్మె చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, గై.నాగరాజు, కుమారస్వామి, రమేష్, మురళి, పాషా, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాలు

**పర్వతగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయాపూర్ గ్రామంలో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌మృతికి నిరసనగా ఐక్య విద్యార్థి సంఘాల బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా పర్వతగిరిలో విద్యాసంస్థల బంద్‌లో ఎబిఎస్ఎఫ్ స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువే కుల దురహంకారంతో విద్యార్థిపై దాడి చేసిన అతని మృతికి కారకుడవడం చాలా బాదాకరమని ఈసంఘటన ద్వారా దేశంలో కుల వ్యవస్థ ఇంకా ఎంతటి విషపుకోరాలు చాచి ఉందో అర్థం అవుతుందని అన్నారు. కుల దురహంకారంతో విద్యార్థిపై దాడిచేసి అతని మృతికి కారకుడవడం చాలా



బాధాకరమని ఈ సంఘటన ద్వారా దేశంలో కుల వ్యవస్థ ఇంకా ఎంతటి విషపు కోరలు చాచి ఉందో అర్ధం అవుతుంది అని అన్నారు. కుల దురహంకారపు హత్యలు సహించకూడదని అందరు కుల నిర్మూలన కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల అధ్యక్షులు కాసర్ల రాజు, మండల ఇంచారి భూక్య ప్రవీణ్, మండల నాయకులు రాజ్‌కుమార్, ప్రణీత్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపిన స్వేరోస్

**పర్వతగిరి, ఆగస్టు 23,ప్రభాతవార్త**

వీఆర్ఏల నిరవదిక సమ్మెకు స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి గారే జయరాజ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో వీఆర్ఏలు చేపట్టే ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ తాము కూడా వారితో కలిసి



ఉత్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషల్ పర్వతగిరి మండల అధ్యక్షుడు కాసర్ల రాజు, మండల ఇంచార్జి భూక్య ప్రవీణ్,జిల్లా నాయకులు జెరిపోతుల వంశీకృష్ణ, మండల నాయకులు రాజ్‌కుమార్, ప్రణీత్, శ్రీధర్,రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా చదువండి స్వేచ్ఛగా జీవించండి

**భీమదేవరపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి పాఠశాలలను ఒక్కరోజ బందులో నిరసన చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఎమ్మార్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకన్న మాదిగ మాట్లాడుతూ రాజస్థాన్‌లో ఓ పాఠశాలలో దళిత విద్యార్థిపై అధ్యాపకుడు మంచినీళ్లు తాగినందుకు చావు దెబ్బలు కొట్టగా, గత మూడు రోజుల క్రితం మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కానీ మరెక్కడైనా ఇలాంటి జరగకూడదన్నారు. కులంపేరుతో దాడులు చేసిన కులం పేరుతో దూషించిన కఠిన చర్యలుంటాయని ఈసందర్భంగా అన్నారు. విద్యార్థుల కష్టపడి ఇష్టంగా చదవాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్వేచ్ఛగా చదువాలని విద్యావేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యా సంస్థలు విజయవంతంగా బంద్ నిర్వహించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రభుత్వ పాఠశాలలు బంద్ పాటించారు. ఇంద్రకుమార్ మేఘాలు హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్ విజయవంతంగా కొనసాగినట్లు ఎంఆర్‌పిఎస్ మండల ఇచార్జి ఏకు శంకర్ తెలిపారు.

ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాజస్థాన్ జిల్లా జలోర్‌లో గల సునారా గ్రామంలో విద్య శిశు మందిర్ అనే ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఇంద్ర మెగ్వాల్ అనే దళిత విద్యార్థి దాహంతో కుండలో నీళ్లు త్రాగినందుకు జులై 20న అగ్రవర్ణాలకు చెందిన ఉపాధ్యాయులు విచక్షణా రహితంగా కట్టడంతో, చెవిలో, తలకు భలమైన గాయాలు కావడంతో దాదాపు 25 రోజులు చికిత్స పొందుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున తుది శ్వాస విడిచాడన్నారు. ఇంత జరిగినప్పటికి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. దేశానికి స్వాతం త్ర్యం వచి 75 సంవత్సరాలు గడుస్తున్నా దళిత విద్యార్థులకు, పేద ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. రాజస్థాన్‌లో అగ్రవర్ణాల ఉపాధ్యాయుని చేతిలో చనిపోయిన ఇందిరా మేగ్వాల్ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే 50లక్షల రూపాయలను, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిని పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించాలని భవిష్యత్‌లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇంచార్జి గోనెల రమేష్‌ముదిరాజ్, ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్, కోగిల ప్రేమ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్,ప్రశాంత్, అజయ్, రాహుల్, వంశీ, సాయి, తేజ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.





# బండి సంజయ్‌ని అరెస్టు చేయడం అమానుషం



**రాయపర్తి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

బండి సంజయ్‌ని అరెస్టు చేయడం అమానుషమని బిజెవైఎం పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం రాయపర్తిమ ఒడల కేంద్రంలో బిజెవైఎం మండల అధ్యక్షులు రాపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నతరుణంలో పోలీసులు అడ్డుకొని అరెస్టు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో అవినీతి, నియంత కుటుంబ పాలన జరుగుతుంది అని కల్వకుంట్ల కవిత ఢిల్లీలో మధ్యం వ్యాపారంలో అక్రమంగా దొరికే రాష్ట్రాన్ని అవహేళన పాలు చేస్తున్న తరుణంలో బిజెపి కార్యకర్తలు కవిత ఇంటిని ముట్టడించారు. ఈ కారణంగా వారిని విచక్షణ రహితంగా కొట్టి రామాండ్ చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శాంతియుత నిరసన తెలియజేస్తున్న సందర్భంగా వేల సంఖ్యలో పోలీసులు, టీఆర్ఎస్ గుండాలు మొహరించి సంజయ్ మీద దాడికి యత్నించి అరెస్టులు చేయడం దారుణమన్నారు. కార్యకర్తలను విచ్చలవిడి చేస్తూ ప్లెక్సీలు, జెండాలు, తగటబెట్టి శునకానంద పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర ఎవరు ఎన్నిక కుట్రలు చేసినా కుతంత్రాలు చేసిన ఆగే ప్రసక్తి లేదని హెచ్చరించారు. యాత్ర ఇంకా ఉవ్వెత్తున చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మూరుగు నవీన్,బిజెవైఎం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పెండ్యాల గణేష్; కార్యదర్శి కొమ్ము ప్రకాష్, సందీప్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేతల చర్య దుర్మార్గం

## ఎమ్మెల్సీ మాజీ ఎంపీ కవితను పరామర్శించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి

**పరకాల, ఆగస్టు 23, ప్రభాతవార్త**

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బిజెపి నేతలు దాడి చేయడం దారుణమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎంపి కవితను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బిజెపి నేతలు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని అన్నారు. మాకు వేలాది మంది సైన్యం ఉంది. మీ ఇండ్ల మీదికి, పార్టీ ఆఫీసుల మీదకు వస్తే మీ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.గతంలో తన ఇంటిపై కూడా దాడికి పాల్పడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బిజెపి నేతల వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ ప్రజలంతా కేసిఆర్ వెంటనే ఉన్నారని స్పష్టం చేశారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలకు కేసిఆర్ బెదిరే నాయకుడు కాదని, ఎంతో మందితో పోరాడి తెలంగాణ సాధించిన ఫైటర్ అని గుర్తు చేశారు. బిజెపి నాయకులు చిల్లర వేశాలు ఇప్పటికైనా ఆపుకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ది చెప్తారని ధర్మారెడ్డి తేల్చిచెప్పారు.



# బిజెపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**పరకాల, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా పరకాల పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను బిజెని నేతలు దగ్ధం చేశారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ప్రజల్లోకి వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పక్కనపెట్టి టిఆర్ఎస్ పార్టీ అధినేత ఇతర పార్టీల నేతలను భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు.

బండి సంజయ్‌ను టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అవినీతి కుటుంబ పాలనపె వ్యతిరేకతతో రాష్ట్ర నలుమూలల నుంచి బిజెపికి లభిస్తున్నభారీ మద్దతును చూసి టిఆర్ఎస్ ఆందోళన చెందుతున్నార అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా పోరాడి వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను తుడిచిపెట్టేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్,జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, నాయకులు నారాయణదాసు, గాజుల నిరంజన్, నరేష్, బాలాజీ, మురళి, రంజిత్, రాజేందర్, ఆకుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు

## నడికూడ ఎంపిడీఓ రాజేంద్రప్రసాద్

**నడికూడ,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను వినియోగించుకోవాలని నడికూడ ఎంపిడొఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు.వృద్యాప్య పెన్షన్ కోసం 57 సంవత్సరాలు నిండిన వారు మీసేవా కేంద్రాల్లో అప్లై చేసుకోవాలన్నారు.వృద్యాప్య పెన్షన్ తో పాటు వితంతు,ఒంటరి మహిళా,బీడి పెన్షన్,వికలాంగుల పెన్షన్ కు కూడా అప్లై చేసుకోవాలని తెలిపారు.

## గిరిజన యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భద్రాచలం ప్రభాతవార్త :

నిరుద్యోగ గిరిజన యువతి, యవకులు స్వయం ఉపాధితో జీవనోపాధి పెంపొందించుకోవాడనికి సబ్సిడిపై, ప్రత్యేక రుణ సధుపాయం అందించాడమే గాక వారు సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని, జీవించడానికి వెలుసుబాటు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజు అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో చర్ల, అశ్వాపురం, ఇల్లెందు గ్రామాలలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం నుంచి సూక్ష్మ చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోనే వారికి 10 మందికి ఉపాధి కల్పించడానికి రుణం మంజూరీ అయిన అభ్యర్థులకు ఒక్కొక యూనిట్‌కు రూ.18లక్షల అందజేయడం జరుగుతుందని అన్నారు. యూనిట్ సభ్యులు బెనిఫిషర్ కంట్రిబూషన్ 10 శాతం చెల్లించి, 30 శాతం బ్యాంకు రుణం పొందుతారని, 60 శాతం సబ్సిడీ రూపంలో వారిక మినహాయింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ.సురేష్ బాబు, జిసిసి డిఎం.వాణి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఈ హరీష్, యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపీ నాయకులు అరెస్ట్

భద్రాచలం ప్రభాతవార్త :

ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత పేరు ఉండటంతో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల వ్యాప్తంగా మంగళవారం బిజెపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు. రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిరసన వ్యక్తం చేస్తుండగా హైదరాబాద్‌లో టీఆర్ఎస్ గుండాలు, పోలీసులు వారిపై దాడి చేసినందుకు నిరసనగా భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా బిజెపీ నాయకులు ప్రభుత్వ దిష్టి బోమ్మను దగ్ధం చేసేందుకు సిద్ధం అవుతున్న తరుణంలో పోలీసులు నాయకులను అరెస్టు చేసారు. అరెస్టు చేసిన వారిలో భద్రాచలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎమ్.రాంమోహన్ రావు, నాయకులు సి.వెంకన్న, డి.వెంకటేశ్వర్లు, సూరత్ సుదర్శన్, పిసి.కేశవ్, ఆవుల సుబ్బరావు, జయరాజు, చర్ల బిజెపీ ప్రధాన కార్యదర్శి నూప రమేష్, సీనీయర్ నాయకులు రమణ, అధికార ప్రతినిధి సంతపూరి రమేష్, ఇర్పా సుబ్బరావు, వెంబడి హరినాద్, అదేవిధంగా దుమ్ముగూడెం మండల నాయకుల తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## ఎంఎస్‌పి ఆధ్వర్యంలో భద్రాచల పట్టణ విద్యాసంస్థలు బంద్ విజయవంతం

భద్రాచలం ప్రభాతవార్త :

రాజస్థాన్‌లో దళిత విద్యార్థి ఇంద్ర కుమార్ మేఘ్వాల్‌ను కులతత్వంతో హత్య చేసారని భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో విద్యార్థుల మానవహారం నిర్వహించి నిరసన తెలయజేసిన మహాజన సోషలిస్ట్ పార్టీ. కార్యక్రమంలో ఎంఎస్‌పి భద్రాచల నియోజకవర్గ కోఆర్డినేటర్ అలవాల రాజాపరియార్ మాట్లాడుతూ రాజస్థాన్‌లోని జోలార్ జిల్లా సురానా గ్రామంలో సర్వసతి శిశు మందిర్ స్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్న 9 సంవత్సరాల దళిత విద్యార్థి ఇంద్ర కుమార్‌ను కుండలో నీళ్ళు తాగాడనే నెపంతో ఆ స్కూల్ టీచర్ ఛైల్ సింగ్ అమానుషంగా కొట్టడం వల్ల ఇరవైనాలుగు రోజుల పాటు చికిత్స పొందుతూ ఈనెల 14న మృతి చెందాడు. సంఘటన దేశ ప్రజలను ఆలోచింప జేయాలని ఆయన అన్నారు. 75 సంవత్సరాల వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ కూడా మన దేశంలో అంటారని తనం అనే మహమ్మారికి బలైన బాలుని కుటుంబానికి మన దేశ ప్రధాని ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. సంఘటన జరిగి రెండు వారాలు గడుస్తున్నా ప్రధాని స్పందించకపోవడంపై అసహనం వ్యక్తం చేసారు. దేశంలో ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా ఎస్‌సిఎస్‌టి అట్రాసిటి చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేసి ఇంద్ర కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. బంద్ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన భద్రాచలంలోని విద్యాసంస్థలకి, మహాజన సోషలిస్ట్ పార్టీ కార్యకర్తలకు, మాదిగ రిజర్వేషన్, స్టూడెంట్ ఫెడరేషన్‌కు పేరుపేరునా అందరికీ ధన్యావాదాలు తెలియజేసారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి పార్టీ నాయకులు సోమక నరేష్ కుమార్ సత్యనారయణ, ప్రభాకర్,వీరం రాఘవులు, హేమలత, పార్వతి, కృష్ణవేణి మరియు ప్రవైటు స్కూల్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో 5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 5వ రోజుకి చేరిన రిలే నిరాహార దీక్షలు బూర్గంపహడ్ మండలాన్ని పోలవరం ముంపు మండలంగా ప్రకటించి మెరుగైన ప్యాకేజ్, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం సమగ్ర పరిహారం ఇవ్వాలని కోరుతూ దీక్షలు కొనసాగుతున్నాయి. 5వ రోజు దీక్షలో సులేమాన్ వీధి నుండి పాల్గొన్న మహిళలు కొమ్ము వెంకటరమణ, పెద్దినేని అరుణ, మహమ్మాద్ అర్షియా, మహిసాక్షి రామసీత, కేసుపాక భూమమ్మ, నందిపాటి కళావతి, కొమ్ము లక్ష్మి, తోకల శాంతమ్మ, గుద్దేటి రాణి, అవులూరి శైలజ, మహమ్మాద్ రజియా, ఎస్‌కె.కరీమా గండికోట నందిని, కనిపెల్లి విజయలక్ష్మి, షేక్ మున్ని, తోకల నాగమణి మరియు పెద్ద సంఖ్యలో హిందు ముస్లిం మహిళలు సుమారు 42 మంది దీక్షలో పాల్గొన్నారు. వీరికి మాజీ ఎంఎల్ఏ కుంజా బిక్షం సతీమణి కుంజా వెంకటరమణ, పెద్దినేని అరుణ, కొమ్ము వెంకటరమణ, మహమ్మాద్ రజియా చేతుల మీదుగా పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం కుంజా వెంకటరమణ మాట్లాడుతూ ముంపు ప్రాంత ప్రజలకు న్యాయబద్ధమైన గోదావరి ముంపు సమస్యను పరిష్కరించాలని గోదావరి వలన మునిగి పోయిన ఇండ్లు నేటికి చమ్మగానే ఉన్నాయని దీని వలన చిన్న పిల్లలకు, వృద్ధులకు అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని భవిష్యత్తులో కూడా ఎన్నో సమస్యలు వచ్చే అవాకాశలు ఉన్నాయని, బూర్గంపహాడ్ గోదావరి ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదే విధంగా గోదావరి ముంపు కారణంగా ప్రభుత్వం ప్రకటించిన రూ.10వేల తక్షణ నష్టపరిహారం నేటికి అసలైన బాధితులకు చాలా మందికి అందలేదని, తక్షణమే వారందరికి నష్టపరిహారం చెల్లించాలని అధికారులను కోరారు. అనంతరం దీక్షలో వారు కూడా పాల్గొన్నారు. దీక్ష సిబిరంలో మహిళలందరు ముంపు బాధిత గ్రామాలను గుర్తించి పోలవరం ప్యాకేజిని ప్రకటించాలని నినదించారు. కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ కెవి.రమణ, ప్రధాన కార్యధర్శి దామర శ్రీను, మున్నా మహమ్మాద్, పోలుకొండ ప్రభాకర్, బి.నరసింహారావు, జక్కం సుబ్రమణ్యం, రాయల వెంకటేశ్వర్లు, లక్కోజు విష్ణువర్ధన్, దుద్దుకూరి రమేష్, బబ్బు రాయుడు, కన్నా శ్రీను, న్యూ సెంచరీ స్కూల్ ఛైర్మన్ లైక్ సార్, పాసికంటి మురళి, ముదిగొండ బాలకృష్ణ, కేసుపాక రవివర్మ, ఆటో యూనియన్ సభ్యులు, ముస్లిం, హిందు, క్రిస్టియన్ అన్ని వర్గాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## నిరుపేద మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీ పరిధిలో నివాసం ఉండే శశికళ(32) తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటుంది. గత కొంత కాలంగా ఆమె ఆర్యోగ్యం బాగాలేకపోవడంతో చికిత్స పొందుతుంది. ఆర్యోగ్యం విషమించడంతో మంగళవారం ఇంటివద్దనే మరణించింది.

శశికళ మరణం విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, శశికళ పార్థివదేహన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఆమె తన వంతు సహాయంగా రూ.5000 శశికళ కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతిరాలికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు. కార్యక్రమంలో భూక్య సీతారాం నాయక్, యన్నం వెంటేశ్వర నాయుడు, వార్డు మెంబర్ శనగ మల్లేష్, గ్రామ పెద్దలు దామోదర్ రెడ్డి, పుల్లారెడ్డి, సీతారాం రెడ్డి, బీరక సాయి తదితరులు పాల్గొని పరామర్శించారు.

## బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసన...బీజేపీ

సారపాక ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల బీజేపీ మండల శాఖ అధ్యక్షులు చుక్కపల్లి బాలజీ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యకర్తలు సారపాక సెంటర్‌లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కేసీఆర్ దిస్టిబొమ్మను దగ్ధం చేయుటకు ప్రయత్నించగా స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో బాలజీ మాట్లాడుతూ తెలంగాణలో నిరసనలు వ్యక్తపరిచే స్వేచ్ఛ కూడా లేకుండా పోలీసు వారు అడ్డుకుంటున్నారని అసహనం వ్యక్తం చేసారు. బీజేపీపై కక్ష్య సాధింపు చర్యగా టీఆర్ఎస్ నాయకులు ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు వెంకటరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాం నాయక్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి ఎం వెంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి బీకర శ్రీను, బిసి మోర్చా మండల అధ్యక్షులు వెలిశెట్టి రామరావు, మోర్చా మండల అధ్యక్షులు వినోద్ నాయక్, దాసరి చినబాబు, ఇట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ, మిల్‌వర్కర్స్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## ఐ.ఎఫ్.టి.యు. జిల్లా కార్యదర్శి జి.రామయ్య

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 23*

ఖమ్మం నగరంలోని కైకొండాయిగూడెం యుపిహెచ్ కాలనీ హమాలీ వద్ద హమాలీ, మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మూడవ మహాసభలు జయప్రదం చేయాలని మహాసభ ప్రచారం గోడపోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య, జిల్లా నాయకులు కె.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో 35 కోట్ల అసంఘటిత శ్రమజీవులకు నేడు బ్రతుకు భద్రత లేదు, సామాజిక భద్రత లేదు, ఉత్పత్తి పంపిణీ రంగాలలో పనిచేస్తున్న హమాలీ అండ్ మిల్ వర్కర్స్ పనులు నిలిపివేస్తే ఎక్కడి సరుకులు అక్కడే ఉండిపోతాయి, ప్రజల వద్దకు సరుకులు చేరకపోతే పరిస్థితులు తీవ్ర సంక్షోభంగా మారుతాయని అన్నారు. అలాంటి ముఖ్యమైన పాత్ర పోషించే శ్రమజీవులకు సామాజిక భద్రత కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రావిడెంట్‌ఫండ్ 1952 భవిష్యత్తు భద్రతపై ఉంది 20 మంది పనిచేసే సంస్థలకు పీఎఫ్ అమలు చేయాలని కానీ వందలాది అమాలీ కార్మికులు పనిచేస్తున్న పిఎఫ్ అమలు చేయడం లేదన్నారు. ఈఎస్ఐ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ్ ఇన్సూరెన్స కార్మిక రాజ్య బీమా చట్టం 1948లో ఈ బీమా చట్టం కార్మికులకు దీమా ఇవ్వడం లేదు. కానీ కార్పొరేట్లకు మాత్రం పాలకులు దీమా ఇస్తున్నారు. నిస్సిగ్గుగా కార్పొరేట్ పన్ను మాఫీలు బ్యాంకు రుణాల ఎగవేతలకు విచ్చలవిడిగా అవకాశాలు ఇస్తున్నారు ఎనిమిది గంటల పని 12గంటలకు మార్చడం 44 కార్మిక చట్టాలను పారిశ్రామిక వర్గాలకు అనుకూలంగా సవరిస్తూ నాలుగు లేబర్ కోర్సు ను తీసుకురావడంలో కేంద్రం ముందు వరుసల ఉంది అనేక ప్రభుత్వ రంగాలను కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు అసంఘటిత కార్మిక సామాజిక భద్రత చట్టం 2008 అనార్గనైజ్డ్ వర్కర్స సోషల్ సెక్యూరిటీ యాక్టు పార్లమెంట్ ఆమోదించి 14 సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. పాలకుల కుంభకర్ణుడి నిద్ర వదిలించటానికి, హమాలీ, మిల్ వర్కర్స్ సంఘటితం కావాల్సిన సమయం వచ్చింది. దీనికై సంఘటితంగా ఉద్యమించాలని ఐఎఫ్‌టియు అనుబంధ సంస్థ అయిన హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ మూడో మహాసభలు ఖమ్మంలో జరుగుతున్నాయని వీటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీలు బి.రమేష్, రాంబాబు, సుధాకర్, వెంకన్న, ఉదయ్‌మోహన్, శోభన్, ఎం.శ్రీను పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ తలపెట్టిన విద్యాసంస్థలబంద్ సక్సెస్

### మానవహారంతో నిరసన

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 23 ప్రభాతవార్త*

రాజస్థాన్ రాష్ట్రంలోని జోలర్ జిల్లా సురానా గ్రామంలో సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో 3వ తరగతి చదువుతున్న దళితబాలుడు ఇంద్రకుమార్ మేగ్వాల్ అందరూ తాగే మంచినీళ్ల కుండలో నీళ్లు త్రాగాడనే నెపంతో ఆ స్కూల్ టీచర్ చైల్‌సింగ్ అమానుషంగా అత్యంత కిరాతకంగా హింసించడం వల్ల బాలుడు మరణించాడని దీనిని నిరసిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. పిలుపులో భాగంగా పలు విద్యాసంస్థలు మూతబడ్డాయి. కులతత్వంతో హత్యచేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం పాతబస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులు ఆందోళన చేపట్టి మానవహారం నిర్వహించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాసంస్థల్లో కులతత్వాన్ని సమూలంగా నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థలు బంద్‌కు పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా పలు విద్యాసంస్థలు బంద్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. రాష్ట్ర, జిల్లా నాయకులు తూరుగంటి అంజయ్య మాదిగ, కూరపాటి సునీల్, తూరుగంటి రాము, సూరేపల్లి నాగేశ్వరరావు, బాకీ శ్రీను, ఆడెపు వెంకట్, మోహన్, నాగేష్, పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ ముత్యాలమ్మ దేవాలయానికి కుర్చీలు అందచేత

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో వెలిసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయానికి దుమ్ముగూడెం గ్రామానికి చెందిన వేముల శ్రీనివాసరావు నాగమణి దంపతులు రెండవ కుమారుడు వేముల ఉపేంద్ర పుణ్యకుమారి దంపతులు వారి కుటుంబ సభ్యులు 50 కుర్చీలను దేవాలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డికి అందించారు. శ్రావణమాసం చివరి మంగళవారం అమ్మవారికి దేవాలయంలో ప్రత్యేక పూజలు, ఆడపడుచులకు తాంబూలాలు ఇచ్చే కార్యక్రమం సందర్భంగా సుమారు రూ.17,500 రూపాయల విలువచేసే 50 కుర్చీలను దేవస్థానానికి అందించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు లేకుండా వినాయకచవితి జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెంకలెక్టరేట్ ఆగస్టు 23 ప్రభాతవార్త*

అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో వినాయకచవితి మహోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రజలకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయకచవితి ఉత్సవాలు, నిర్వహణపై అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, మండపాల్లో వ్యర్థాల సేకరణకు చెత్తబిన్స్ ఏర్పాటు చేయానలి తెలిపారు. ప్లాస్టిక్ వినియోగించకుండా ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ గణేష్ ఉత్సవాలు జరిగేలా యంత్రాంగానికి సహకరించాలన్నారు. మండపాల్లో విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని అనుమతులు ఉత్సవ కమిటీలు తీసుకొని ఉండాలన్నారు. అదేవిధంగా విద్యుత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, కార్యదర్శులు మండపాలను తనిఖీ చేసి ఏర్పాట్లను అనుమతులను పరిశీలించాలన్నారు. అక్రమ విద్యుత్ వినియోగిస్తే విద్యుత్ చౌర్యం కింద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజా రక్షణ చాలా ముఖ్యమని శాంతికి బంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ తీగలకు తగలకుండా విగ్రహాల ఎత్తును తక్కువగా ఉండేవి ఏర్పాటు చేయాలని కమిటీలకు సూచించారు. సెప్టెంబర్ 9న నిర్వహించు నిమజ్జన కార్యక్రమాలను నిర్దేశించిన స్థలాల్లో మాత్రమే చేయాలని, వేరే చోట్ల చేయడానికి అనుమతి లేదని చెప్పారు. మండపాలతో పాటు నిమజ్జన ప్రాంతాల్లో ఫైర్ సేఫ్టీ చాలా ముఖ్యమని, నిమజ్జన ప్రాంతాల్లో అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. మండపాల్లో భక్తులు చేయాల్సినవి, చేయకూడని అంశాలపై తయారు చేయబడిన మినిట్స్ ప్రతులను ఉత్సవ కమిటీ ద్వారా అన్ని మండపాల కమిటీ సభ్యులకు అందజేయు విధంగా చర్యలు తీసుకోవాలని డీఆర్‌ఓకు సూచించారు. మండపాల్లో భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వినిపించాలని మతసామరస్యాన్ని కాపాడాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత మైక్ వినియోగించటానికి అనుమతి లేదని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు కూడా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ రసాయనాలతో తయారు చేయబడిన విగ్రహాలు వల్ల పర్యావరణానికి ముప్పు ఉందని కావున మట్టివిగ్రహాలనే వాడాలని సూచించారు. మున్సిపాల్టీలు, మేజర్ గ్రామపంచాయతీలు కాలుష్య నియంత్రణ మండలి, స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు ద్వారా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయాలని సూచించారు. ఏర్పాట్లు, పర్యవేక్షణకు ప్రత్యేకంగా పర్యవేక్షణ అధికారులను నియమిస్తామని, లోటుపాట్లు గమనిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఒ రమాకాంత్, డిఆర్ఒ అశోక్‌చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, ఎక్సైజ్ ఈఎస్ జానయ్య, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, డిఈవో సోమశేఖరశర్మ, గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్, అధ్యక్షుడు వందనపు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షుడు ఎ.లక్ష్మణ్, ఎర్రా కామేష్, కూరా శ్రీధర్, గౌరవ సలహాదారులు గుమలాపురం సత్యనారాయణ, కత్తెర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*

రాజస్థాన్ రాష్ట్రంలో దళిత విద్యార్థి మేఘ్వాల్‌ను కుండలో నీళ్ళు



తాగాడని అగ్రకుల అహంకారంతో బడిలో కొట్టి చంపిన కీచక టీచర్‌ను విద్యా వ్యవస్థ నుంచి పూర్తిగా తప్పించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని కోరుతూ.. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు బూర్గంపహాడ్ మండలంలోని విద్యాసంస్థల బంద్‌ను ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో దేపంగి రమణ, రామచంద్ర మాదిగలు సంపూర్ణంగా బంద్ నిర్వహించారు. బంద్‌కు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నరసింహరావు, మిరియాల నాగముత్యం, ఉప్పెల్లి శ్యామ్ మరియు బింగి కుయార్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న భద్రాచలం జడ్జికి ఘనంగా వీడ్కోలు

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం సీనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తున్న సురేష్ పదోన్నతిపై వెళ్తున్న సందర్భంగా జడ్జికి కోర్టు సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. జడ్జి సురేష్ భద్రాచలంతో పాటు మణుగూరులో కూడా అధనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భద్రాచలంలోని ఎపిపి సాంబా దుర్గబాయ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజురెడ్డి అధే విధంగా మణుగూరు పోలీస్ శాఖ, కోర్టు శాఖల వారి ఆధ్వ ర్యంలో సురేష్ దంపతలును నిర్వహించారు.



## మణుగూరు కోర్టు ఇన్‌చార్జి మెజిస్ట్రేట్‌కు ఆత్మీక వీడ్కోలు



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :*

మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ సి.సురేష్‌కు మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. మెజిస్ట్రేట్ సురేష్ పదోన్నతిపై మహబూబాబాద్‌కు బదిలీపై వెళుతున్న సందర్భంగా బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మెజిస్ట్రేట్ సురేష్‌ను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. మణుగూరు సబ్‌డివిజన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సీఐలు ముత్యం రమేష్, జి.శ్రీనివాస్, బి.రాజగోపాల్‌లు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షులు కూర్మ విజయారావు, నాయ్యవాదులు రమణారెడ్డి, రామకోటయ్య, నగేష్‌కుమార్, శైలజ, సర్వేశ్వరరావు, పోశం భాస్కర్, బద్దం శ్రీనివాసరెడ్డి, అశోక్, సంధ్య, పావని, చొక్కయ్య, కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దహనం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :*



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, బండి సంజయ్ అక్రమఅరెస్ట్‌ను ఖండిస్తూ మణుగూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పున్నం భిక్షపతి, మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు మెరుగు రవీంద్రనాద్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి బ్రహ్మతేజ, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు అన్నాబత్తుల వెంకటేశ్వర్లు, వీర రమేష్, దూదిపూడి శివప్రసాద్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిపెల్లిలో హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :*



మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపెల్లిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్, రాంప్రసాద్, రమేష్, శైలజ, రోజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలి

*మణుగూరు క్రైమ్,ఆగస్టు 23 ప్రభాతవార్త:*

సురక్షా బస్‌స్టాండ్ సెంటర్‌లో మంగళవారం ఆటో డ్రైవర్లకు ఎస్సై.పురుషోత్తం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ప్రతి ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్,యూనిఫాం ధరించాలని అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు ఆటోలను ఇష్టానుసారంగా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ ఆటోలను నిలపరాదన్నారు. ప్రతి ఆటో టాప్‌పై నంబర్‌ను తప్పకుండా వేసుకోవాలన్నారు. ఎవరైనా మద్యం సేవించి,సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రయాణికుల పట్ల,మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించరాదని, ప్రయాణికులు ఎదైనా వస్తువులు తమ ఆటోలలో మర్చిపోయిన,వదలి వెళ్లిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్లకు పలు సూచనలను ఎస్సై చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్,డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు చలానాలు విధించారు.



## కోల్ ప్రొడక్షన్‌లో మణుగూరు ఓసీ కీలకం



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 2021న22 సంవత్సరానికి సంస్థ నిర్ధేశించిన కోల్ ప్రొడక్షన్, ట్రాన్స్‌పోర్టు టార్గెట్‌ను అధికమించడంలో మణుగూరు ఓసీ కీలక పాత్ర పోషించిందని మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఓసీ నందు అభినందన పురస్కారం అందుకున్న సందర్భంగా మాట్లాడుతూ మణుగూరు ఓసీ బొగ్గు ఉత్పత్తి, రవాణాల్లో అభినందన పురస్కారాన్ని ఇద్దరు జీఎంల చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో 2022-23 సంవత్సరం సంస్థ నిర్ధేశించిన టార్గెట్‌ను సమిష్టి కృషితో అధికమించి మర్ని పురస్కారాలు అందుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోఎంఎన్‌జీ ఓసీ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు వితరణ



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :*

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 500 మంది విద్యార్థులకు ఖమ్మంకు చెందిన గ్రెస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రూ. 2.50లక్షల విలువగల నోట్ పుస్తకాలు, బ్యాగులు, పలకలు, గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,జీఎస్ఎస్ ఇంచార్జి ఆర్వీ రామారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అన్నిరకాలుగా అదుకోవాలి



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :*

దివ్యాంగులను రాష్ట్రప్రభుత్వం అన్నిరకాలుగా అదుకోవాలని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించిఇవ్వాలని మణుగూరు మండల దివ్యాంగుల సేవాసంఘం అధ్యక్షులు షేక్ ఇమామ్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవన్ ఆవరణలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. దివ్యాంగులకు అందవలసిన పథకాలు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని అర్జీలు పెట్టుకున్నా దివ్యాంగులను పట్టించుకోవడంలేదని, దివ్యాంగుల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సాంబశివరావు, ట్రెజరర్ ఉమ, స్వరూప, స్వర్ణ, రమాదేవి, ప్రసన్న, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :** భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్)లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నవారికి వెంటనే వేతనాలు విడుదల చేయాలని మణుగూరు మండల ఏఐటీయూసీ కార్యదర్శి అక్కి నర్సింహారావు, సీపీఐ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ సభ్యుడు కామిశెట్టి రామారావులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో మాట్లాడారు. బీటీపీఎస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుటుంబాలు గడవడం కూడా వారికి కష్టంగా ఉందని, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లపై అధికారులు దృష్టిసారించి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు.




## పశువులకు దాణా పంపిణీ



*అశ్వాపురం,ఆగష్టు23ప్రభాతవార్త.*

మండల ప్రాథమిక పశు వైద్యకేంద్ర ం ఆధ్వర్యంలో మంగళవారం ఇటీవల గోదావరి వరదల ముంపుకు గురైన ఆనందాపురం,చింతిర్యాల గ్రామాల రైతుల పశువులకు ఉచితంగా దాన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక ఏడీ జగదీష్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అన్నమల సరస్వతి,వీఎల్ఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



*అశ్వాపురం,ఆగష్టు23ప్రభాతవార్త.*

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత నెలరోజులుగా సమ్మెచేస్తున్న వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన దీక్షాశిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్ కల్పించాలని,55సంవత్సరాలు నిండిన వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్,ఇసంపల్లి పవన్‌సాయి,వీఆర్ఏలు శేఖర్,నాగయ్య,ప్రదీప్, రాజ్‌కుమార్, వెంకట్,నరేష్‌రెడ్డి,నర్సింహారావు, కన్నమ్మ, ముత్యం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు,పుస్తకాల పంపిణీ



*కరకగూడెం,ప్రభాతవార్త:*

ఖమ్మం నగరానికి చెందిన గ్రేస్ సేవా సొసైటీ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో సొసైటీ ఇంచార్జ్ రామారావు మంగళవారం ఉమ్మడి కరకగూడెం,పినపాక మండలాల్లోని కలవలనాగారం, భట్టుపల్లి,దుగినేపల్లి, రెడ్డిగూడెం,పోతురెడ్డిపాడు,గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 350 మంది విద్యార్థులకు సుమారు 1.75 లక్షల విలువైన వస్తువులు, స్కూల్‌బ్యాగులు, నోట్‌బుక్స్, గిఫ్ట్‌ప్యాకెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రేస్ సేవా సొసైటీ అధ్యక్షుడు ఎం జాకబ్‌ను అభినందించారు. రామారావు పాల్గొన్నారు..



# సిపిఐ పట్ల నిబద్దత గల నాయకులు సిద్ది వెంకటేశ్వర్లు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
సిపిఐ పార్టీ పట్ల నిబద్దత గల నాయకుడు సిద్ది వెంకటేశ్వర్లు అని అటువంటి నాయకుడిని కోల్పోవడం బాధాకరమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య అన్నారు. మంగళవారం సిద్ది వెంకటేశ్వర్లు సంతాప సభ సందర్భంగా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ది వెంకటేశ్వర్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బధపడుతూ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారన్నారు. చిన్నప్పటి నుంచి కమ్యూనిష్టు భావాలను కలిగి ఉన్న సిద్ది వెంకటేశ్వర్లు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ అనారోగ్యంతో కొంత కాలం క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన పార్టీలో కొనసాగినంత కాలం అనేక పదవులను అలంకరించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సైతం సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శిగా ఎన్నికయ్యారని ఆయన ఆజీవాంతం పార్టీలో అజాత శత్రువుగా కొనసాగారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ, మండల కార్యదర్శు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, సహాయ కార్యదర్శి కౌన్సిలర్ కుమ్మరి రవిందర్, శంశుద్దిన్, మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఉమ్మగాని హరీశ్, బంటు యాదరిగి, కొమరయ్య, ఎస్కె.వలి, సత్యనారాయణ, భైరవేణి సదానందం, మోజేస్, సత్యనారాయణ, కనకతార, పోచమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కుల దుహంకార హత్యలను నిర్మూలించాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
దేశంలో జరుగుతున్న కుల దుహంకార హత్యలను నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని దీనికి వ్యతిరేకంగా నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంతెన సత్యనారాయణ, పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీశ్‌గౌడ్, బీఎస్పీనాయకులు రాయల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం నిర్వహించిన బంద్ విజయవంతమైందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజస్థాన్‌లోని జులౌర్ జిల్లాలోని సురానా అనే గ్రామంలో సరస్వతీ శుశు మందిర్ పాఠశాలలో ఉపాధ్యాయుడు చైల్ సింగ్ అత్యంత క్రూరంగా ఇంద్ర మేఘవాల్‌ను కుల దుహంకారంతో హత్య చేయడం దారుణమని అన్నారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి స్పందించకపోవడం శోచనాయమన్నారు. ఈ హత్య దేశ ప్రజలను ఎంతగానో కలిచివేసిందని అందులో బాగంగా దేశ వ్యప్తంగా నిరసనగా చేపట్టిన బంద్ విజయవంతమైందన్నారు. దేశంలో సమైఖ్యతా రాగం పాడుతూనే ముస్లీంలు, దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలలో ఉన్న విద్యాసంస్థలలో నిమ్న, అగ్ర వార్ణాలు అనే బేధాలు కొనసాగుతున్న ప్రధాని పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. దేశంలో కుల, మతాల పేరుతో విద్వేశాలు పెరిగిపోతున్నాయని ఇప్పటికైనా వీటిని నివారించాలని డిమాండ్ చేశారు. ఇంద్రమేఘవాల్ కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ఈ హత్యకు పాల్పడిన చైల్‌సింగ్‌ను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చైర్మన్ ఆర్థిక సహాయం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



పట్టణంలో ప్రమాదవశాత్తు నిర్మాణంలో ఉన్న మూడో అంతస్తు భవనం నుంచి పడి మృతి చెందిన భాను ప్రతాప్ మృత దేహానికి ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు నివాళులు అర్పించారు. మంగళవారం మృత దేహంను సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మృతుడి అంత్య క్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సందబిందు తదితరులు చైర్మన్‌తో ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన

**టేకులపల్లి,ఆగస్టు 23 ప్రభాతవార్త:**



మండలంలోని మహాత్మగాంధీ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల, సెల్ఫ్‌మేనేజ్ మెంట్ బాలికల హాస్టర్‌లో సులానగర్ వైద్యాధికారి విరుగు నరేష్ ఆద్వర్యంలో వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఆనంతరం వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యుక్త వయస్సులో వచ్చే రక్త హీనత తదితర వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేశారు.ఆదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో వైద్యశిబిరం నిర్వహించి గ్రామాలలోని ప్రతి ఇంటిని సందర్శించి గ్రామస్తులకు సీజన్‌లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజు, వైద్యసిబ్బంది పరంగిణి,సత్యవతి, ప్రసన్న,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ,శకుంతల, వార్డెన్ కృష్ణవేణి ,ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రభుత్వ పతనానికి ప్రారంభం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
మునుగోడులో ఓటమి భయం, కూతురు లిక్కర్ కుంభకోణంలో కూరుకుపోయిన నేపథ్యంలో కేసీఆర్ భాజపా నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ అరెస్టులను చేయించడం తెరాస ప్రభుత్వ పతనానికి నాంది అని భాజపా జిల్లా అధికార ప్రతినిధి రాంచందర్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం తెరాస ఎదుర్కొంటున్న దుర్భరస్థితిని మళ్లించేందుకు కేసీఆర్ భాజపా నాయకులను టార్గెట్ చేసి మరీ అరెస్టులు చేయిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా శాంతియుతంగా ముందుకు వెళ్తున్న బండి సంజయ్‌ను అడ్డుకోవడమే కాకుండా అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంను అపహాస్యం చేయడమేనని అన్నారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు, హుజురాబాద్ ఎన్నికల్లో డబ్బులను ఎదజల్లిన విషయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిని, ప్రాణత్యాగాలను చేసిన వారిని విస్మరించి నేడు తెలంగాణ వ్యతిరేకులకు భోగభాగ్యాలు అనుభవించే అవకాశం కల్పించిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ నిరుద్యోగులు నేడు వయోపరిమితి దాటి నిరాశకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప తెలంగాణ కుటుంబాలని అర్థాకలితో అలమటిస్తున్నాయని ఆరోపించారు.

## భాస్కర్‌కు పితృ వియోగం

**గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:**
సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి స్థానికుడు పాలడుగు భాస్కర్ తండ్రి పాలడుగు చిన్న వెంకయ్య(74) అనారోగ్యానికి గురై గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది తెల్లవారుజాము మంగళవారం ఇంధిరానగర్ కాలనీ సొంతనివాసంలో తుదిశ్వాస విడిచారు. చిన్నవెంకయ్యకు భార్య వెంకటమ్మ పార్టి సభ్యురాలిగా, వార్డుసభ్యురాలిగా సేవ లందించారు. పెద్దకుమారుడు భాస్కర్ సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులుగా ప్రజా, కార్మికసమస్యలపై పోరాటాలు చేస్తున్నారు. రెండవ కుమారుడు రవి హైదరాబాద్‌లోని ప్రగతి నగర్‌లో సిపిఎం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాఠశాలలో పనిచేస్తున్నారు. మూడవ కుమారుడు ప్రభాకర్ ఏఐఎస్ కోచింగ్‌సెంటర్‌లో, కుమార్తె కవిత ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ నగరకమిటి సభ్యురాలిగా, రెండవ కుమార్తె సునిత అంగన్‌వాడి యూనియన్ నాయకురాలిగా పనిచేస్తు కుటుంబం కమ్యూనిస్టు సిద్దాంతాలను అనుసరించే విధంగా ప్రోత్సహిస్తు తుది శ్వాసవరకు పార్టికే సేవలందించారు.

# ఇల్లెందు వార్త




## రుణాలు సద్వినియోగ చేసుకొని ఆర్థికంగా ఎదగాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
బ్యాంకుల నుంచి ముద్ర రుణాలు తీసుకున్న వారు ఆర్థికంగా ఎదగాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 12 మంది లబ్దిదారులకు ముద్ర రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణాలు తీసుకున్న వారు ఆర్థికంగా ఎదుగుతూ, తీసుకున్న రుణాలను నెలనెలా బ్యాంకుల్లో కిస్తీని చెల్లించేందుకు ఒక ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. రుణాలు ఇచ్చిన బ్యాంకుకు సరైన సమయంలో డబ్బులు కడుతూ ఉంటే తీసుకున్న రుణం తీరిన తర్వాత మరో రుణం కోసం దరఖాస్తు చేసుకుంటే బ్యాంకు వారు సహకారం తక్షణమే అందిస్తారని తెలిపారు. చెక్కులను తీసుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నాగరాజు, ముద్రలోన్ ఇన్‌చార్జి హనుమ పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీలో రక్షణ బృందం పర్యటన



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే-5 ఉపరితలగనిలో మంగళవారం యంత్రాల కదలికలపై రక్షణ పక్షోత్సవాల సందర్భంగా పలు యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్షణ బృందం అధికారి మట్లాడుతూ జేకే-5 ఓసీలో ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు రక్షణ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా వివిధ రకాల యంత్రాలను పరిశీలించి వాటి వినియోగంలో తీసుకోవాల్సిన యంత్రాల కదలికలపై, వేగ నియంత్రణపై రక్షణ పరమైన చర్యలను వివరిస్తూ ఆపరేటర్లకు అవగాహన కల్పించామన్నారు. ఎల్లప్పుడు యంత్రాల వద్ద రక్షణతో పని చేయాలని అధికారులు, సూపర్‌వైజర్లు నిత్యం అప్రమత్తతతో వ్యవహరిస్తూ ఉద్యోగులకు రక్షణ పరమైన నిబంధనలు తెలియజేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఎజిఎం (ఇఅండ్ఎం) ప్రభాకరరావు, ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, గని రక్షణాధికారి ఎ.శివప్రసాద్, ఉండం బ్రహ్మం, దేవేందర్‌నాయక్, నరసింహారావు, వర్క్‌మెన్ ఇన్స్‌స్పెక్టర్ అశోక్, లింకన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందులోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ముస్లిం విద్యార్థుల సీట్లు తక్షణమే భర్తీకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాచార్యులు తెలిపారు. ఐదో తరగతిలో 17, ఆరో తరగతిలో 15, ఏడో తరగతిలో 19, ఎనిమిదో తరగతిలో 20, ఇంటర్ ప్రథమ ఎంపీసీలో 5, ఇంటర్ ప్రథమ బైపీసీలో 16 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ముస్లిం, క్రిస్టియన్ విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందన్నారు. సంబంధిత దరఖాస్తులను తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాల, జూనియర్ కళాశాల 24 ఏరియాలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ 9110360408, 7331170863, జూనియర్ లెక్చరర్ డి.అశోక్ 9154919354, పాఠశాల కోఆర్డినేటర్ బి.గాంధి 8106727820లను సంప్రదించాలని కోరారు.

# అంతరపంటలతో అధిక ఆదాయం : తుమ్మల

## కేరళ నుంచి పరిశీలనకు వచ్చిన ప్రత్యేక శాస్త్రవేత్తల బృందం

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగం ఆర్థికంగా



అభివృద్ధి చెందాలనే ఏకైక లక్ష్యంతో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న అవిశ్రాంత కృషికి నిదర్శనమే మండలంలో కొనసాగుతున్న పామాయిల్ ఫ్యాక్టరీలు, పామాయిల్ వ్యవసాయం. వాటి ద్వారా అత్యధికంగా ఆదాయాలను రైతాంగం పొందవచ్చుననే సదుద్దేశ్యంతో ఈ ప్రాంత రైతులను పామాయిల్ వ్యవసాయానికి అలవాటు చేసి, వాటిని పరిశీలించడానికి వివిద ప్రాంతాలనుండి రైతులను, మంత్రులను, శాస్త్రవేత్తలను ఈ ప్రాంతానికి తీసుకువచ్చిన ఘనత తుమ్మలకు దక్కింది. ఈ క్రమంలోనే పామాయిల్ తోటలలో అంతర పంటల ద్వారా అధిక ఆదాయాన్ని ఎలా పెంపొందించుకోవాలో అనే అంశాన్ని పరిశీలించేందుకు కేరళ,కర్నాటక రాష్ట్రాలనుండి ప్రత్యేక శాస్త్రవేత్తల నిపుణుల బృందాన్ని మండలానికి తీసుకువచ్చి పామాయిల్ తోటలను పరిశీలన చేశారు. మండలంలోని అల్లిపల్లి గ్రామానికి చెందిన ఆలపాటి శ్రీరామచంద్ర ప్రసాద్ పామాయిల్ తోటను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాస్త్రవేత్తలు డాక్టర్ షారూక్ అరవింద్, డాక్టర్ వి.ఏ.మహ్మద్ నిస్సార్ లతో కలిసి మంగళవారం పరిశీలించారు. అంతర పంటలు వేయడానికి ఈ ప్రాంతం సానుకూలంగా ఉందా...? లేదా..? అనే అంశాలను పరిశీలించే దిశగా ట్రయల్ మొక్కగా జాజికాయ, జాపత్రి మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు.

" అంతరపంటలతో అధిక ఆదాయం '

ఇప్పటివరకు పామాయిల్ వ్యవసాయంలో అంతరపంటలను ఉపయోగించి రైతులు అధనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడం తెలియదని, అంతరపంటలతో కూడా అదిక అదాయాన్ని పొందవచ్చునన్నారు. కేరళ,కర్నాటక రాష్ట్రాలలో వాతావరణం చాలా చల్లగా ఉండటం వలన అక్కడ సుగంధ ద్రవ్యాల పంటలు అదికంగా దిగుబడి నిస్తాయన్నారు. అదేవిదంగా మన



రాష్ట్రంలో పంటలను పండించడానికి విడిగానైతే అవకాశం ఉండదు కాబట్టి పామాయిల్, కొబ్బరి తోటలలో అవకాశం ఉంటుందన్నారు. 15 సంవత్సరాలు దాటిన పామాయిల్ తోటలలో అంతరపంటగా జాజికాయ, జాపత్రి, మిరియాల వంటి మొక్కలను వేయవచ్చునన్నారు. దీనికి ముఖ్యంగా చల్లని వాతావరణం, భూమి తేమగా ఉండాలన్నారు. అందుకే పామాయిల్ తోటలు సానుకూలంగా ఉంటాయన్నారు. పామాయిల్ వాస్తవానికి 25 నుండి 30 సంవత్సరాల వయస్సుకు రాగానే వాటి దిగుబడి ఉండదు కనుక పామాయిల్ చెట్లను నరికివేస్తారు. ఆ సమయంలో అంతర్‌పంటలుగా వేసిన సుగంధ ద్రవ్యాల మొక్కలు మంచి ప్రతి ఫలాన్ని అందించి రైతులకు లాభసాటిగా ఉంటాయన్నారు.

ప్రత్యేకంగా వ్యవసాయ పద్దతులు అవలంబించనవసరం లేదు.

అంతర పంటలకోసం ప్రత్యేకంగా అధనపు వ్యవసాయ పద్దతులను చేయాల్సిన పనిలేదు. పామాయిల్ కోసం వేసే డ్రిప్, ఎరువులు, వంటి సహజమైన పద్దతులతోనే మంచి ఫలితాలను పొందవచ్చును. పశువుల బెడద, క్రిమి క్రీటకాల బెడద వంటి నష్టం చేసే పరిస్థితులు ఉండవు.

***పామాయిల్ తోటలు అనుకూలంగా ఉంటాయి***
***.(శాస్త్రవేత్త , డాక్టర్ షారూక్ అరవింద్,)***



" ఉష్ణ ప్రదేశాలలో సుగంధ ద్రవ్యాల మొక్కలు వాస్తవానికి దిగుబడిని ఇవ్వడం కుదరదు. వీటికి అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగిన ప్రాంతాలు అవసరం ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా పామాయిల్ సాగు ఉన్నట్లు తెలుసుకొని ఈ ప్రాంతంలో పరిశీలించడానికి సానుకూల ప్రాంతాన్ని ఎంపిక చేసేందుకు కేరళ నుండి మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు మేరకు రావడం జరిగింది. ఈ ప్రాంతాలలో ఉన్న పామాయిల్ తోటలలో జాజికాయ, జాపత్రి, మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాలను పెంచవచ్చును. వీటికి అత్యధికంగా తేమశాతం ఉన్న భూములు, నీడ అవసరం ఉంటాయి. "

***' డెమో ప్లాంటేషన్ వేస్తున్నాము '***
***.(శాస్త్రవేత్త వి.ఏ. మహ్మద్ నిస్సార్,)***



" సుగంధ ద్రవ్యాల మొక్కలకు అత్యధిక ఆదాయం కేరళ, కర్నాటక రాష్ట్రాలలో ఉంటుంది. ఈ రాష్ట్రంలో కూడా వాటిని పెంచడానికి సత్తుపల్లి ప్రాంతంలో ఓ వ్యవసాయ క్షేత్రంలో డెమో ప్లాంటేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాము. వీటి దిగుబడి తో ముందు తరాలవారికి మంచి భవిష్యత్ ఉండి ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని అశాభావం వ్యక్తం చేస్తున్నాము."

కార్యక్రమంలో యం.వి. మధుసూధన్ డిడిహెచ్, యం, అనంతరావు కన్సల్టెంట్, ఉమ్మడి జిల్లాల ఉధ్యాన మరియు పట్టుపరిశ్రమల హెచ్ ఓ లు యం.మాధవి, అనసూయ, మరియాన, డివిజనల్ అధికారులు ఉదయ్ కుమార్, బాలకృష్ణ, ఉద్యానవన అధికారులు సందీప్, నగేష్, మీనాక్షి పాల్గొన్నారు.




## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ




*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం సైబర్ నేరాలపై ఎస్ఐ చల్లా అరుణ ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం అంతా ఆన్‌లైన్ డిజిటల్ పేమెంట్‌లు కావడంతో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తమ తమ పాస్‌వార్డ్‌లు ఇతరులకు చెప్పవద్దని, ఎవరైనా ఫోన్‌ల ద్వారా ఓటిపిలు అడిగి నప్పుడు చెప్పవద్దని అన్నారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసానికి గురైతే సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## ఆసరా పింఛన్లకోసం దరఖాస్తు చేసుకోండి:ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్ల కోసం అర్హులైన వారు ఈనెల 31వ తేదీ లోపు మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ 57 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛను కోసం అవకాశం కల్పించారని ఇందుకు గాను అర్హులు సంబంధిత పత్రాలతో మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వితంతు పింఛను, ఒంటరి మహిళ పింఛను, బిడి కార్మిక పింఛను, వికలాంగుల పింఛను కోసం మరియు డయాలసిస్ పేషెంట్‌లు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## డబుల్ బెడ్‌రూమ్‌లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మేజర్ పంచాయతీలో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ గృహాలను మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరిశీలించడం జరిగింది. మండల అధ్యక్షుడు మొగళ్లపు చెన్నకేవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ గృహాలను అసలైన లబ్దిదారులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో ఇల్లులేని ప్రతీ పేదకు ఇల్లు కట్టి ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక వేలాదిమంది ఇల్లులేని వారు ఉన్నా పేటలో కేవలం 20ఇల్లు కట్టి ఆశచూపించారని అన్నారు. నిర్మాణం పూర్తయిన లబ్దిదారులకు కేటాయించకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు సత్యవరపు తిరుమల, వేముల భారతి, బూసి పాండు, బండారు మహేష్, దేవరాజ్, రామకృష్ణ అమర్‌నాద్, సర్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వారావుపేటలో విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. రాజస్థాన్‌లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో దళిత విద్యార్థి పట్ల వ్యవహరించిన తీరుకు నిరసనగా బంద్ నిర్వహించడం జరిగింది. నార్లపాటి సుబ్బారావు మాట్లాడుతూ రాజస్థాన్‌లో 3వ తరగతి విద్యార్థి నీటి కుండలో మంచినీరు త్రాగాడనే నెపంతో టీచర్ విచక్షణా రహితంగా కొట్టాడని దీంతో ఆ దళిత విద్యార్థి చికిత్స పొందుతూ మరణిం చడం చాలా బాదాకరమన్నారు. అంటరానితనంతో ఇప్పటికి ఇబ్బంది పెట్టడం బాదాకరమన్నారు. దళితుల మీద దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అశోక్, రాంబాబు, భీమయ్య పాల్గొన్నారు.

## విఆర్ఎల సమ్మెకు రేషన్ డీలర్‌ల మద్దతు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు చేస్తున్న నిరవధిక సమ్మెను మండల రేషన్ డీలర్‌లు సందర్శించి సంఘీభావం తెలిపారు. మంగళవారం రేషన్ డీలర్ అసోసియేషన్ నుండి పుల్లారావు మాట్లాడుతూ విఆర్‌ఎ న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని కోరారు. నెలరోజులుగా మేము సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విఆర్‌ఎలు అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎలు పలువురు పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, మండల పరిషత్ సిబ్బందికి ఫిజియోథెరపీపై అవగాహన సదస్సు నిర్వహించారు. హైద్రాబాద్ నిజాం ఇన్సిస్టూట్ నుండి వచ్చిన వైద్యులు డాక్టర్ రమేష్, సంతోష్‌లు ఈ అంశంపై అవగాహన కల్పించారు. కాగా కార్యక్రమానికి హాజరైన ఎంపిపి మాట్లాడుతూ ప్రతీ రుగ్మతకు ఫిజియోథెరఫీ చాలా ఉపయోగపడుతుందని, ఇది మనం స్వయంగా నేర్చుకోవడం వలన చాలా ఉపయోగాలుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల కళాశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె లిల్లీ సృజన మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి పూర్తయిన విద్యార్థినిలు ఇంటర్ ఎంపిసి, బైపిసిలో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను ఫొటో, ఆధార్‌కార్డు, టెన్త్ సిసిని జతచేసి ఈనెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు 7207998965 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# ఎంపిపి నిధులతో మరమ్మత్తులు



*కారేపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త*

శిథిలావస్తకు చేరుకున్న అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను సంబంధిత అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన క్రమంలో ఎంపిడివో చంద్రశేఖర, ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్ స్పందించిన ఫలితంగా స్వల్పవ్యవధిలో అంగన్వాడీ కేంద్ర మరమ్మత్తులు పూర్తి చేసారు సింగరేణి మండలం వెంకటియాతండాలో గల గిద్దెవారిగూడెం -2 అంగన్వాడీ కేంద్రంలో వెంకటియాతండా, మీటియాతండా గ్రామాలకు చెందిన అంగన్వాడీ కేంద్రాలను నడుపుతున్నారు అయితే ఇటీవల కురిసిన బారీ వర్షాల ఫలితంగా శ్లాబు పై కప్పు పెచ్చులు ఊడి పడటంతో పాటు ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిసి_తి నెలకొంది. దీంతో చిన్నారులు ప్రతి రోజు బిక్కుబిక్కుమంటూ కేంద్రంలో ఉండాల్సి వస్తుంది. పరిసి_తిని గమనించిన అంగన్వాడీ టీచర్ జర్పల శాంతి విద్యార్థుల ఇబ్బందుల గురించి అధికారులకు తెలిపారు ఈ క్రమంలో మండల పరిషత్ నిధులు లక్షా 50 వేల రూపాయలను మంజూరి చేసారు. ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రానికి నూతనంగా శ్లాబు వేయడంతోపాటు రంగులు, మరమ్మత్తులు, ఫ్లోరింగ్ పూర్తి చేసారు. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు బానోతు బాలునాయక్ మరమ్మత్తులను గడువుకంటే ముందే మరమ్మత్తులు పూర్తి చేయడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేసారు

# నయన్‌రాజ్, అపర్ణ దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్

*వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:*

రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వసంతలక్ష్మి దంపతుల కుమారుడు రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పువ్వాడ నయన్‌రాజ్, అపర్ణ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం సీనియర్ రాజకీయ నాయకులకు పువ్వాడ నాగేశ్వరరావు దంపతులను, మంత్రి పువ్వాడ





అజయ్‌కుమార్ దంపతులను మదన్‌లాల్ కలిశారు. మదన్‌లాల్ వెంట మాదినేని ప్రసాద్, పాముల వెంకటేశ్వరరావు, హనుమకొండ రమేష్, కొత్తా వెంకటేశ్వరరావు, బానోతు రవిప్రకాష్, కారుకొండ బోస్, నాగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




*వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:*

దేశవ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా మందా కృష్ణమాదిగ ఆదేశానుసారం ఇంద్రకుమార్ మెగ్వాల్ మృతికి నిరసనగా విద్యాసంస్థల బంద్ దేశవ్యాప్తంగా నిర్వహించారు. అందులో బాగంగా మంగళవారం వైరా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి కోట నాగకోటేశ్వరరావు మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల ఇంచార్జి కంచర్ల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్‌సి నాయకులు మాగంటి బాబురావు మాదిగ, విహెచ్‌పిఎస్ నాయకులు కారుమంచి అంకన్న మాదిగ పాల్గొని విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు.

## ఖమ్మం యువకులకు అవార్డులు



*వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:*

భారత స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని అర్పిత సాహిత్య సాంస్కృతిక సంస్థ వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు అవార్డులు ప్రధానం చేసింది. హైదరాబాద్‌లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విదానయలయం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం పట్టణానికి చెందిన సుడా, వైరా మున్సిపాలిటీ టౌన్ ప్లాన్ అధికారి ఇటుకల భాస్కర్ కుమారుడు ఇటుకల దుర్గాసాయికిరణ్, ఉమాశంకర్, నాగేంద్రలకు నిర్మాణ రంగంలో 3డి ఎలివేషన్స్ రంగంలోచేసిన కృషికి గుర్తింపుగా అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గనగళ్ళ విజయ్‌కుమార్, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల గోపిని పరామర్శించిన మదన్‌లాల్



*వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామానికి చెందిన ఇండ్ల గోపి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఖమ్మం హాస్పిటల్‌కి వెళ్లి గోపిని పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి గోపి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మదన్‌లాల్ వెంట మాదినేని దుర్గాప్రసాద్, హనుమకొండ రమేష్, కొత్తా వెంకటేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, బోస్ ఉన్నారు.

## ముఠామేస్త్రి చిట్టి మృతి విచారకరం: కట్ల

*వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:*

వైరా ముఠామేస్త్రి మడుపల్లి చిట్టి ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు అన్నారు. స్థానిక 12వ వార్డు నందు చిట్టి నివాసం వద్ద చిట్టి భౌతికఖాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఠామేస్త్రిగా చిట్టి అందరితో కలుపుగోలుతనంగా ఉండేవాడని, అతని మృతి చాలా విచారకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల పుల్లయ్య, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల రాముడు, రేచర్ల విశ్వనాథం నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

*కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి,ఎంఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌ను మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. మందా కృష్ణమాదిగ పిలుపు మేరకు బంద్‌ను సంపూర్ణంగా నిర్వహించారు.రాజస్దాన్‌లో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఒక దళిత విద్యార్ది పాఠశాలలో కుండలో నీళ్ళు తాగినందుకు ఉపాధ్యాయుడు కొట్టడం ద్వారా విద్యార్ది చనిపోవడం జరిగిందని ఆరోపిస్తూ దానికి నిరసనగా విద్యాసంస్థల బంద్ నిర్వహించారు ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ కూల నిర్మూలన జరగలేదన్నారు. సమాజంలో మార్పు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మామిడాల మోహన్‌రావు, పగిడిపల్లి సతీష్, మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, సతీష్, రఘుపతి, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.తొలుత మరణించిన విద్యార్థి ఇంద్రకుమార్ మృతికిసంతాప సూచికంగా మౌనం పాటించారు.




## ఫ్రీడం కప్పు గెలుచుకున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



*కారేపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త*

ఆజాద్‌కీ అమృత వజ్రోత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లాస్థాయి ఫ్రీడంకప్పులో కబడ్డీ, ఖోఖో ఆటలలో సింగరరేణి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రదమ స్తానాన్ని సాదించారు ఖోఖో ఆటలో ప్రదమ స్తానం పొందిన విద్యార్థులకు ఖమ్మం జిలాల కలెక్టర్ వి పి గౌతమ్ బహుమతులు ఇవ్వగా కబడ్డీ ఆటలో ప్రదమ స్తానం పొందినవారికి ఖమ్మం డిఇవో యాదయ్య బహుమతులు అందజేసారు పాఠశాల ప్రదానోపాద్యాయులు నామా నాయక్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్దులు ఆటలలో కనబరిచిన ప్రతిబ ఆదారంగానే జిల్లా స్థాయిలో ప్రధమ స్తానం పొందినట్లు చెప్పారు. విద్యార్దులకు వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణ ఫలితంగానే విజయం సాదించారన్నారు ఆటలలో మంచి గుర్తింపుతోపాటు ఉన్నత స్తానం పొందాలని విద్యార్దులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఇటి శ్రీరామ్ పాల్గొన్నారు.



## ఆదివాసీ జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి

*కారేపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త*

గిరిజన హక్కులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో హైదరాబాద్‌లో సెప్టెంబర్ 3న జరిగే జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రదానకార్యదర్శి భూక్యావీరభద్రం, దుగ్గి కృష్ణలు కోరారు సింగరేణి మండలం పాటిమీద గుంపులో జాతీయసమావేశాల పోస్టర్ ,కరపత్రాలన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలివ్వకుండా రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను కాలరాస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అటవీరక్షణ చట్టం పేరుతో గిరిజనులను వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఏజెన్సీప్రాంతాలలో ఎన్నో సంవత్సరాలుగా పోడుభూములు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్న వందలాది గిరిజన కుటుంబాలు ఇటీవల కాలంలో అటవీ అధికారుల దాడులతో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజనులు ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అద్యక్షులు వజ్జా రామారావు, జిల్లా నాయకులు బాదావత్ సైదులు నాయక్, మండల కార్యదర్శి దారావత్ రవి, నాయకులు కరపాటి సీతారాములు, రాంబాయమ్మ, రాంకోటి, సరవయ్య శోభన్‌బాబు పాల్గొన్నారు.

## పెద్ద చిట్టికి ఘన నివాళి

*వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:*

సిపిఐ సీనియర్ నాయకులు వైరా పట్టణంలో మేజర్ హమాలీ మేస్త్రి అయినా మడుపల్లి పెద్ద చిట్టి(68) అకాల మృతి చెందడంతో మరణవార్త తెలుసుకున్న మండల కార్యదర్శి యామాల గోపాలరావు, ఏఐటియుసి మండల కార్యదర్శి గారపాటి అశోక్ పెద్ద చిట్టి భౌతికఖాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మూట కొండ, కొండా, రామకృష్ణ, ఏనుగంటి సత్యం, పఠాన్ కరిముల్లా, నాగేశ్వరరావు, ప్రసాద్ నివాళులు అర్పించారు. ముఠామేస్త్రి మడుపల్లి చిట్టి మృతదేహానికి వైరా వర్తక సంఘం అధ్యక్షులు, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైరా వర్తక

# తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్తాబవుతున్న పాఠశాలలు





***కల్లూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త***

కల్లూరు తోపుడు బండి పౌండేషన్ వారి ఆధ్వర్యంలో కల్లూరు మండలంలో ఉన్నటువంటి ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు ముస్తాబవుతున్నాయి. ఆగస్టు 15 కు ముందుగానే రఘునాథగూడెం పాఠశాలకు రంగులు పూర్తిచేయడం జరిగింది. అలాగే శాంతినగర్ పాఠశాలకు కూడా రంగులు పూర్తి చేశారు. ప్రస్తుతం అంబేద్కర్ నగర్‌లో ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలకు రంగులు వేయడం పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమాలన్నీయు తోపుడు బండి ఫౌండేషన్ కల్లూరు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌కె.సాధిఖ్ చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాంతినగర్ వాసులు, రఘునాథగూడెం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఒక్క అంబేద్కర్ నగర్ పాఠశాలకు మాత్రమే సుమారుగా రూ. 95 వేలు ఖర్చుపెట్టి రంగులు వేయించడం, క్రీడా మైదానాన్ని చదును చేయించడం జరిగింది.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి



***కల్లూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త***

కల్లూరలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆగస్టు 1వ తేదీ నుండి వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో రోగులకు, వారి వెంట వచ్చే సహాయకుల్లో ఒకరికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆసుపత్రిలో భోజనం అందిస్తున్న తీరును మెనూ చార్ట్ ప్రకారం ఖచ్చితంగా అందజేయాలని భోజనం తయారుచేసి వడ్డించే వారిని వైద్యాధికారి లవన్‌కుమార్ హెచ్చరించారు. మెనూ ప్రకారం ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో అందుతున్న భోజనాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. రోగులకు భోజనం, వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని వైద్యులు తెలిపారు. మండల పరిధిలోని గ్రామల ప్రజలు, పరిసర గ్రామ ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.

# ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## -నియోజకవర్గంలో 40వేలు దాటిన పించన్లు : సండ్ర



***తల్లాడ, ఆగష్టు 23, ప్రబాతవార్త***

టిఆర్‌ఎస్ ప్రభుత్వం పారదర్శకంగా ప్రబుత్వ కార్యక్రమాలు పేదలకు అందేవిధంగా మంజూరిచేసిందని స్తానిక ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం 29వేల మందికి పెన్షన్లు వస్తుండగా అదనంగా ఆగష్టు 15 నుండి 11వేల మందికి వివిద రకాల పెన్షన్లు మంజూరి అయా ్యయని వీటితోపాటు డయాలసిస్ రోగులకు కూడా పించన్లు ఇచ్చే ప్రక్రియను త్వరలో ప్రారంబించనున్నట్లు చెప్పారు. అయితే త్వరలో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులతో పాటు కల్యాణలక్ష్మీ, కొత్తగా పించన్లు మంజూరి అయిన వారికి కూడా లబ్దిదారుల గృహాలకు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో పించను రూ. 600 ఇసు ్తండగా తెలంగాణాలో వికలాంగులకు రూ.3వేలు, సాదారణ పించన్లు రూ. 2016లు ఇవ్వడం జరుగుతుందని కొందరు తాత్కాలిక ప్రయోజనాల దృష్ట్యా కెసిఆర్ ప్రబుత్వంపై ఆరోపణల చేయడం సిగ్గుచేటన్నారు అబివృద్ధి, సంక్షేమమే గీటురాయిగా ముందుకు సాగుతున్న తెలంగాణలో సంక్షేమ పథకాల విషయంలో అబివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని ఇబ్బందిపాలు చేయడం కోసం కొన్ని శక్తులు అలజడి సృష్టించటం కోసం కుట్ర చేస్తున్నాయని అలాంటి వాటికి ఎదురోడ్డి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సండ్ర గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి, ఎంపిపి దొడ్డా శ్రీను, రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకటేలాల్,దూపాటి భద్రరాజు, సర్పంచ్‌లు శీలం కోటారెడ్డి, జొన్నలగడ్డ ఆర్యా, తూము శ్రీనివాసరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జివిఆర్, కేతినేని చలపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ. 10లక్షల చెక్కు అందజేత



***తల్లాడ, ఆగష్టు 23, ప్రబాతవార్త***

మండల పరిధిలోని బిల్లుపాడులో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ ్య రూ. 10లక్షల చెక్కును అందజేసారు. మంగళవారం బిల్లుపాడులో జరిగిన కార్యక్రమంలో విద్యుత్ ఎడిఇ షేక్ ఖాదర్‌బాబు, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావుతో కలసి కుటుంబసభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సైదా కుటుంబసభ్యులకు అందజేయడం జరిగిందని, గతంలో పార్టీ సభ్యత్వం నుండి మంజూరైన రూ. 4లక్షలను కూడా కుటుంసభ్యులకు అందజేసినట్లు గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎఇ రాజేష్, పలువురు తెరాస నాయకులు పాల్గొన్నారు.

# 30వ రోజుకు చేరిన విఆర్‌ఎల నిరవధిక సమ్మె

***తల్లాడ, ఆగష్టు 23, ప్రబాతవార్త***

తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విఆర్‌ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారంకు 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ 30 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు విఆర్‌ఎలకు ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పే స్కేలును వెంటనే విడుదల చేయాలని, 55 ఏళ్లు నిండిన విఆర్‌ఎల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, వారికి పెన్షన్లు మంజూరి చేయాలని డిమాండ్ చేసారు. విఆర ఎలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ పాలనలో నిత్యం రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తున్నారని తక్షణమే ఆ సమస్యలను నెరవేర్చాలని వారు కోరారు.



ఈ కార్యక్రమంలో విఆర్‌ఎలు ఆంజాద్, శ్రీను, ఖాదర్, రహీమ్, జన్నీ, ఎస్‌కె మస్తాన్, లూర్ధు, దారా, బాబు తదతరులు పాల్గొన్నారు.




# బంద్‌కు సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు

***పెనుబల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త ::***

ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల అఖిలపక్షం నాయకులు ఇచ్చిన విద్యాసంస్థల దేశ వ్యాప్త బంద్‌కు సహకరించిన పెనుబల్లి మండలంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ స్కూల్స్, కేజీ టూ పీజీ విద్యా సంస్థలకు ఎంఆర్‌పిఎస్, అనుబంధ సంఘాల అఖిలపక్షం నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. బంద్‌కు సహకరించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సామాజిక ఉద్యమ నమస్సులతో కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలలో ప్రతిభ కనబరిచిన జేవీఆర్ విద్యార్థులు



***సత్తుపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త:***

అజాద్‌కా అమృత్ మహోత్సవాలలో భాగంగా ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సార్ధర్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారు. మంగళవారం ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ పానెం రామచందర్రావు తెలిపారు. ఈ పోటీలలో అథ్లెటిక్స్ విభాగంలో లాంగ్ జంప్‌లో సోయం బాబు 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, షార్ట్‌పుట్ నందు ద్వితీయ స్థానాలను సాధించాడు. విజజేతలకు ప్రిన్సిపల్ రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ వీరన్న, గేమ్స్ విభాగపు అధ్యాపక బృంధం అభినందించారు. ఈ కార్యక్రమంలో గేమ్స్ ఇంచార్జి డి. బంగారి, సభ్యులు మధు, కె. రవి కుమార్,విజయలక్ష్మీ, రాంబాబు, డా. వినోద్ కుమార్, ఎస్‌కే. పీర్ సాహెబ్, ఎం. విజయ రామకృష్ణ, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు అంబేద్కర్‌నగర్‌కు చెందిన న్యాయవాది ఎంపిక

***కల్లూరు, ఆగష్టు 23, ప్రభాతవార్త***



ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సదస్సుకు జిల్లా వాసి ఎంపికయ్యారు. సెప్టెంబర్ 22న సింగపూర్‌లో జరగనున్న ఈ సదస్సులో కల్లూరు మండల కేంద్రం అంబేద్కర్ నగర్‌కు చెందిన న్యాయవాది ఉబ్బన రామకృష్ణ పాల్గొననున్నారు. మంగళవారం ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు ఖమ్మం బ్రాంచిలో నిర్వహించిన కార్యక్రమంలో డిఆర్‌ఎం సాయిబాబా, డిఎస్‌ఎం చిరంజీవి, టిఎం సాంబయ్య తదితరులు రామకృష్ణను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# టిబి నివారణకు వైద్యాధికారులతో సహకరించాలి

***గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:***

వైద్యుల సలహ, సూచనలు పాటించి సమాజంలో టిబి నివారణకు వైద్యధికారులతో సహకరించాలని వైద్యులు డాక్టర్ రాజేష్ అన్నారు. మంగళవారం ఆరోగ్య కేంద్రంలో టిబి నివారణ అవగాహన కార్యక్రమం చేపట్టారు. టిబి అనుమానితులు 25మంది నుండి కఫం శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు పెర్కోన్నారు. రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడుతు ఉంటే, ఛాతిలో నొప్పి, జ్వరం, ఆకలి మందగించడం లక్షణాలు ఉంటే అశ్రద్దచేయక ప్రభుత్వ ఆసుపత్రిలో కఫం పరీక్షలు చేసుకోవాలని, ఈపరీక్షలన్ని ఉచితంగా చేయబడుతాయని పెర్కోన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా మందులు అందిస్తారని ఆందోళన పడరాదన్నారు.

# విఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించండి



*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
విఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు డిమాండ్ చేసారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న విఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని ఆయన చెప్పారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఆర్ఏల జాయింట్ యాక్షన్ మండల కమిటి ఆధ్వర్యంలో విఆర్ఏలు నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు గత ముప్పై రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం ఆయన తన మద్దతును, సంఘీభావంను తెలిపారు. ఈ సందర్భంగా ధర్నా శిబిరంలో కర్నాటి భానుప్రసాదు మాట్లాడుతూ విఆర్ఏల పేస్కేల్ అమలు చేయాలని, అర్హత కల్గిన విఆర్ఏలకు పదోన్నతి ఇవ్వాలని, 55 ఏళ్ళు పైబడిన విఆర్ఏల వారసులకు ఉద్యోగం ఇస్తూ రిటైర్‌మెంట్ బెలిఫిట్స్ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరవధిక సమ్మెలో విఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా ఉపాధ్యక్షుడు దేశబోయిన నాగుల్‌మీరా, నేలకొండపలి ్ల మండల కమిటి అధ్యక్షుడు పసుపులేటి సైదులు, మండల నాయకులు సోందు, నరేష్, పద్మ,ఆదినారాయణ, కే.పుల్లయ్య, ఎం.సంతోష్‌కుమార్, కే.గురుస్వామి, శ్రీనివాసరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. విఆర్ఏల నిరవధిక సమ్మెకు నేలకొండపలి మండల సిపిఐ సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, తిరుమలాపురం గ్రామ సిపిఐ కార్యదర్శి భూక్య వె ంకటేశ్వరరావు, నాయకులు భాణోత్ రంజిత్ తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు.

# పెన్షనర్‌ల సమస్యల పోరాటానికి మద్దతు ఇవ్వండి

## -ఎంపి నామాకు వినతి



*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
పెన్షనర్‌ల సమస్యలను పరిష్కరించాలని, కనీస పెన్షన్‌ను వేతనంలో సగభాగంగా రూ.9వేలు నిర్ణయించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టిపిపిఆర్‌పిఎ) జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు డిమాండ్ చేసారు. ఖమ్మం ఎంపి, టిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు నామా నాగేశ్వరరావును మంగళవారం ఖమ్మంలో వారు కల్సి వినతిపత్రంను అందచేసారు.

ఇపిఎస్ 95 పెన్షనర్‌ల సమస్యల పరిష్కారానికి లోక్‌సభ లోపల, వెలుపల జరపుతున్న ఆంధోళన, పారాటాలకు మద్దతు తెలపాలని వారు కోరారు. గత పదేళ్ళుగా పెన్షనర్‌ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఆలిండియా ఇపిఎస్ పెన్షనర్స్ కోఆర్డినేషన్ కమిటి, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్‌లు పోరాడుతన్నాయని వారు చెప్పారు. డిసెంబర్ మొదటి వారంలో డిల్లీలో జాతీయ సదస్సు నిర్వహించాలని, నాలుగు రోజులపాటు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేయటానికి నిర్ణయించినట్లు వారు చెప్పారు. అలాగే, ఈ నెల 25వ తేదీన ఉదయం గంటలు 10-30 నిమిషాలకు ఖమ్మం ఇపిఎఫ్‌వో కార్యాలయం వద్ద పెన్షనర్‌లు చేపట్టనున్న ధర్నాకు మద్దతు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్.గోపిచంద్, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లంచెట్ల భాస్కరరావు, జిల్లా కార్యదర్శి సిహెచ్.భాస్కరరెడ్డి, జిల్లా నాయకుడు దాసరి స్వామినాధం తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతిని చెల్లించి చిత్తశుద్దిని చాటుకోవాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా



*కామేపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :*
నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ ఎన్నికలకు ముందు అనంతరం చేసిన వాగ్దానం మేరకు నిరుద్యోగ బృతిని చెల్లించి ఆదుకొని చిత్తశుద్ధిని చాటుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.సీపీఎం కామేపల్లి మండల కమిటీ సమావేశం పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం అధ్యక్షతన జాస్తిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందాయని విమర్శించారు.పోడు భూముల సమస్య ,భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు.పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించాలని కోరారు.చదువుకున్న నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి అందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల నాయకులు రాయల సత్యనారాయణ, ఏర్పుల శాంతయ్య,కిన్నెర రామచంద్రయ్య,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరిధి దాటితే చర్యలు :జిల్లా మలేరియా అధికారి



*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త*
మండలంలోని ఆర్.యం.పిలు, పి.యం.పిలు తమ పరిధిలోనే వైద్యం చేయాలని, పరిది దాటి రోగులకువైద్యం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆర్.యం.పిలు, పి.యం.పిలతో మండల వైద్యాధికారి ప్రియాంకసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విషజ్వరాలు ప్రభలుతున్న కారణంగా ఆర్.యం.పిలు, పి.యం.పిలు వారి పరిధిలోనే వైద్య సేవలు అందించాలని, రోగుల వివరాలను ఎప్పటికప్పుడుస్థానిక ఆశాల ద్వారా వైద్యాధికారులకు తెలియజేయాలని సూచించారు. రోగులుకు ప్రాధమిక చికిత్స మాత్రమేచేయాలని, యాంటీబయాటిక్స్, సెలేన్‌లు వాడవద్దన్నారు. అంతకు మించి వైద్యం అవసరమైతే రోగులను ప్రభుత్వాసుపత్రులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ భద్రకాళి, సర్పంచ్ పద్మ, యస్.ఐ విజయ,పంచాయతీ కార్యదర్శి ఖాదర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంజయ్ గృహనిర్బంధం అమానుషం

*గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:*
ప్రజాసంగ్రామ యాత్రని భగ్నం చేయాలనే దురుద్దేశంతో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కరీంనగర్‌లోని ఆయన సొంత ఇంటిలో గృహనిర్బందం చేయడం అమానుషమని బిజెపి పార్టి మైనార్టి రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ అన్నారు. గృహనిర్బందం చేయడాన్ని నిరసిస్తు మండల అద్యక్షులు ఠాకూర్ జస్వంత్ ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానికంగా నిరసన తెలిపారు.




# విద్యాసంస్థల బంద్ విజయవంతం




*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
రాజస్దాన్ రాష్ట్రంలో దళిత విద్యార్ధి ఇంద్రమేగ్యాల్ హత్యను నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ వ్యవస్దాపక జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మండల ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపలి నందు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్దలు బంద్‌ను విజయవంతం చేసాయి. విద్యార్ధులు అందరూ తరగతులను బహిష్కరించి నినాధాలు చేసారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, జిల్లా, మండల నాయకులు పొట్టపింజర బాలస్వామి, కుక్కల రవీందర్, పగిడికత్తుల రమేష్, కనకపూడి రవి, పగిడికత్తుల నాగరాజు, తోళ్ళ సురేష్, గుండెపోగు శ్రీకాంత్, పుల్లయ్య, జస్వంత్, రాము, శివ, నవీన్ పాల్గొన్నారు.

# మండలంలో 2,616పెన్షన్ మంజూరు

*తిరుమలాయపాలెం,ఆగస్టు 23, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని పలు గ్రామ పంచాయితీలో సుమారు 2616 ఆసరా పించన్లు మంజూరు అయినట్లు ఎంపీపీ మంగీలాల్ నాయక్ తెలిపారు. ఎప్పటి నుండో ఎదరుచూసునతన్న వృదాప్య, వికలాంగ, ఒంటరి మహిళలకు 15 తేదీన ప్రకటించిన జాబితాలో మండల పరిధిలోని సుమారు వృద్దాప్య 1736 పించన్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. వికలాంగులు 277, వితంతువులు 609, ఒంటరి మహిళలు 19,గీత కార్మికలు 35 మంజూరు కాగా దీనిలో అత్యధికంగా పిండిప్రోలు గ్రామపంచాయితీలో సుమారు 211 మందికి పెన్షన్లు మంజూరైనట్లు కార్యదర్శిబాలాజీ తెలిపారు.ముఖ్యమంత్రికి ఎంపీపీ బోడ మంగీలాల్‌నాయక్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల అవసరాల కోసం రూ. లక్షలు వెచ్చించి వారి అభ్యున్నతికి కృషిచేస్తుందని ఆయన అన్నారు.

# డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## గోకినేపల్లిలో రెండు డెంగ్యూ కేసులు నమోదు



*ముదిగొండ,ఆగస్టు 23, ప్రభాతవార్త :*
మండల పరిధిలోనిగోకినేపల్లి గ్రామంలో రెండు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో విషయం తెలిసి అప్రమత్తమైనా జిల్లా పంచాయితీఅధికారి హరిప్రసాద్, డివిజనల్ పంచాయితీ అధికారి పుల్లారావు, గోకినేపల్లిలో డెంగ్యూ పాజీటీవ్ వచ్చిన ఇండ్లలోనే పరిసరాలను ఆకస్మికంగా మంగళవారం వారు తనిఖీ చేశారు. ఇండ్లలో ఉన్న పాత టైర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించి ఇంటి చుట్టూ పరిసరాలు ఎప్పటిక్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. అనంతరం డెంగ్యూ జ్వరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. మరొక కేసు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు, సర్పంచ్‌లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలకు నితనయం అందుబాటులో ఏఎస్ఎం ఆశా వర్కర్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి పి సూర్యనారాయణ,సర్పంచ్ గుగులోత్ క్రాంతి, పంచాయితీ కార్యదర్శులు ఎఎస్ఎం, ఆశావర్కర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పామాయిల్ తోటలు పరిశీలించిన కేరళ శాస్త్ర వేత్తల బృందం

**- పామాయిల్‌లో అంతర్ పంటగా జాజికాయ పంట సాగు చేయండి**



**సత్తుపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం, నారాయణపురం, పాకలగూడెం గ్రామాలలో సాగు చేస్తున్నటువంటి పామాయిల్ పంటలను ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ రీసెర్చ్ (ఐఐఎస్ఆర్) కాలికట్టు కేరళ శాస్త్ర వేత్తల బృంధం మంగళవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ముందుగా మండలంలోని పాకలగూడెం, నారాయణపురం గ్రామాలలో సాగు చేస్తున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ తోటలను కేరళ శాస్త్రవేత్తలు డాక్టర్ వీపి. మహ్మద్ నిస్సార్, డాక్టర్ సారోన్ అరవింద్ లు పరిశీలించడం జరిగింది. పామాయిల్ తోటలు సాగు చేయడానికి అనుకూలమైనటువంటి భూమికావడం వల్ల ఈ తోటలలో అంతర్ పంటగా జాజి కాయలను సాగు చేయడానికి ఈ తోటలు చాలా అనుకూలంగా ఉన్నాయని శాస్త్రవేత్తల బృంధం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మరియు రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలలోన వరికి ప్రత్యామ్నాయంగా సాగు ఖర్చు తక్కువ, కోతుల బెడద లేకుండా, చీడ పీడలు ఆశించకుండా ఒక సారి నాటితే 30 సంవత్సరాలు వరకు ఆధాయం వచ్చే ఆయిల్ ఫామ్ పంటలను రైతులందరూ సాగు చేయాలని శాస్త్ర వేత్తులు సూచించారు. పామాయిల్ పాగులోని మెలకులు, నీరు, ఎరువులు, యాజామాన్యం సమగ్ర సస్య రక్షణ చర్యలు గురించి మరియు పామాయిల్‌లో అంతర్ పంటగా జాజి కాయ, కోకో, కూరగాయలు, పూల పంటలతో పాటు బోర్డర్‌లో శ్రీ గంధం, సర్వి, ఎదురు వంటి మొక్కలు సాగు చేసి అధనపు ఆధాయాన్ని రైతులు పొందవచ్చని, జాజి కాయ పంట నీడలో పెరిగే పంట అని వేసవిలో అతిగ ఉష్ణోగ్రతను తట్టుకోలేదని, శాస్త్రవేత్తలు డాక్టర్ మహ్మద్ నిస్సార్, డాక్టర్ సారోన్ అరవింద్‌లు తెలిపారు. తమ పరిశీలనలో ఈ తోటలలో జాజికాయ పంట సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు లాభాలు కూడా పొందవచ్చున్నారు. జాజి కాయలను వంట దినుసులలో ఎక్కువుగా వాడుతారని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసుకునే రైతులందరూ డ్రిప్ ఇరిగేషన్ కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా, ఉధ్యాన వన, పట్టు పరిశ్రమశాఖ డిప్యూటి డైరెక్టర్ మధుసుధన్, ఆయిల్ పామ్ బిందు సేధ్యం సలహాదారు అనంతరావు, హైదరాబాదు ఆర్టీ కల్చర్ ఉధ్యానవన శాఖ అధికారి మాధవి, ఖమ్మం జిల్లా ఉధ్యాన వన పట్టు పరిశ్రమశాఖ జిల్లా అధికారి అనసూయలు రైతులను కోరారు. దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. వారి వెంట సహాయ సంచాలకులు కె. అనిత, టీఆఎస్ ఆయిల్‌ఫెడ్ డివవిజనల్ అధికారి బాలకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ ఉధ్యాన వన అధికారి మీనాక్షి, ఉధ్యాన వన అధికారులు నగేష్, ఉదయ్ కుమార్, కె. సందీప్, జె. కిషోర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా



**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం నగరంలోని జెడ్పీ సర్కిల్‌లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ టీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారారని అన్నారు. పాదయాత్ర నిర్వహిస్తున్న తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అన్నారు. పాదయాత్ర నిర్వహిస్తున్న దగ్గర టీఆర్ఎస్ నాయకులు భారతీయ జనతాపార్టీ ఫ్లెక్సీలు తగలబెట్టి రోడ్లపైకి వచ్చి రౌడీమూకల లాగా దాడులకు తెగబడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించటం దారుణమని అన్నారు. టీఆర్ఎస్ నాయకులను కంట్రోల్ చేయలేక మా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ని అరెస్ట్ చేశారని ఆరోపించారు.

**ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ ర్రాష సీఎం కుమార్తె..:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇరుక్కుపోయారని దాని నుంచి తెలంగాణ ప్రజలను దృష్టి మరల్చేందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం బండి సంజయ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారని అన్నారు. శాంతియుతంగా ఎమ్మెల్సీ కవిత ఇంటి వద్ద నిరసన తెలియజేస్తున్న పార్టీ నాయకులు, మహిళా మోర్చా నాయకులపై పోలీసులు అక్రమంగా దాడిచేసి అరెస్టు చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని, ఇప్పటికైనా పోలీసులు టీఆర్ఎస్ పార్టీకి గులాంగిరి చేయటం మానుకోవాలని హితవు పలికారు. తమ పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్‌రాథోడ్, రుద్రప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, యువమోర్చా ఖమ్మంజిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్‌గౌడ్, నాయకులు వీరవెల్లి రాజేష్, నల్లగట్టు ప్రవీణ్, విజయరెడ్డి, అనిత, రజిని, సుగుణ, నెల్లూరు కోటేశ్వరరావు, మోత్కూరు శ్రీనివాసరావు, ఢీకొండశ్యామ్, దుద్దుకూరు కార్తీక్, విజయరాజు, కొవ్వూరు నాగేశ్వరరావు సతీష్, వల్లాల రమేష్, కందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలన కేడీ పాలన

**- పెట్రోల్, నిత్యావసర ధరలను తగ్గించాలి**

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

**ప్రభాతవార్త, ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం:** పెరిగిన పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ ధర్నాకు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ జావీద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రెండు కలిసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. మోడీ, కేడీలు ఇద్దరు కలిసి రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు, వంటగ్యాస్ విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారని, ప్రజలను నట్టేట ముంచుతున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్యులు ప్రయాణం చేయలేని పరిస్థితికి ఈ ప్రభుత్వాలు తీసుకురావటం సిగ్గుచేటన్నారు. మన దేశం మరో శ్రీలంక కాకముందే మనందరం సమయస్ఫూర్తితో మేల్కొని మోడీ-కేడీల ప్రభుత్వాలను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రెండో డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, దిద్దుకూరు వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, ఖమ్మంజిల్లా కిసాన్ అధ్యక్షులు ముక్క శేఖర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు ఓబిసి పుచ్చకాయల వీరభద్రం, ఎస్సీ జిల్లా అధ్యక్షులు బొందయ్య, వడ్డె నారాయణరావు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# కన్నుల పండుగగా భద్రాద్రి రామయ్య నిత్య కళ్యాణం



**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మంగళవారం భక్తజనుల నడుమ కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండుగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షింతలు, ప్రసాదం వితరణ అందజేసారు.

## హెడ్‌మాస్టర్ రామారావు సస్పెండ్

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** వైరా మండలం కేజీసిరిపురం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.రామారావును సస్పెండ్ చేసినట్లు వరంగల్ ఆర్జేడీ నుండి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఖమ్మం జిల్లా డిఈవో ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులపట్ల అసభ్యంగా ప్రవర్తించిన అంశంలో హెచ్.ఎం.పై విచారణ చేపట్టి సంబంధిత నివేదికను వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులకు పంపించటం జరిగింది. వారి ఆదేశానుసారం మంగళవారం హెడ్‌మాస్టర్ రామారావును విధుల నుండి సస్పెండ్ చేయటం జరిగిందని తెలిపారు. విద్యార్థినుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఖమ్మం యువకులకు అవార్డులు



**ఖమ్మం,ఆగస్టు 23, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకొని అర్పిత సాంస్కృతిక సంస్థ వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వ్యక్తులకు అవార్డులు ప్రధానం చేసింది. హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం పట్టణానికి చెందిన ఇటికాల దుర్గాసాయికిరణ్, ఉమాశంకర్ నాగేంద్రలకు నిర్మాణ రంగంలో 3డి ఎలివేషన్స్ రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా అవార్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గనగళ్ల విజయ్‌కుమార్, దైవజ్ఞ శర్మ పాల్గొన్నారు.

## పరిధి దాటితే చర్యలు : జిల్లా మలేరియా అధికారి

**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆర్.యం.పిలు, పి.యం.పిలు తమ పరిధిలోనే వైద్యం చేయాలని, పరిది దాటి రోగులకు వైద్యం చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆర్.యం.పిలు, పి.యం.పిలతో మండల వైద్యాధికారి ప్రియాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విషజ్వరాలు ప్రభలుతున్న కారణంగా ఆర్.యం.పిలు, పి.యం.పిలు వారి పరిధిలోనే వైద్య సేవలు అందించాలని, రోగుల వివరాలను ఎప్పటికప్పుడు స్థానిక ఆశాల ద్వారా వైద్యాధికారులకు తెలియజేయాలని సూచించారు. రోగులుకు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, యాంటీబయాటిక్స్, సెలేన్‌లు వాడవద్దన్నారు. అంతకు మించి వైద్యం అవసరమైతే రోగులను ప్రభుత్వాసుపత్రులకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ భద్రకాళి, సర్పంచ్ పద్మ, యస్.ఐ విజయ, పంచాయతీ కార్యదర్శి ఖాదర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

